విశాఖపట్టణం
సోమవారం 22 డిసెంబర్ 2025

For a pure tomorrow..

జయ జయహే

jayajayahey.in సంపుటి: 8 సంచిక: 333 వెల: రూ.5/- పేజీలు: 8

Published From Visakapatanam Circulated by Ananthapur, Kadapa, Chittor, Srikakulam, Vijayanagaram, Thirupathi, Ongole, East, West Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool

## అక్రమ చొరబాట్లను ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్

బంగ్లాదేశీయులు అక్రమంగా భారత్‌లోకి వచ్చేందుకు సాయం: మోదీ

కాంగ్రెస్ హయాంలో రైతుల కష్టాలను వినే నాథుడే లేడన్న ప్రధాని-

రూ.10,601 కోట్లతో నిర్మించనున్న

యూరియా ప్లాంట్‌కు మోదీ శంకుస్థాపన

2

# సమరోత్సాహంలో.... వైయస్ఆర్సీపీ

ప్రత్యేక ప్రతినిధి, జయజయహే:

**ఇటీవల వైయస్ఆర్సీపీ చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమం రాష్ట్ర రాజకీయాల్లో ఒక కీలక మలుపుగా నిలిచింది. ప్రజాస్వామ్యంలో ప్రజల స్వరం ఎంత శక్తివంతమో ఈ కార్యక్రమం మరోసారి స్పష్టంగా చూపించింది. గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు విస్త ృతంగా నిర్వహించిన ఈ ఉద్యమం, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటిని సమగ్రంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలనే లక్ష్యంతో ముందుకు సాగింది. పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయడం వల్ల ఈ కార్యక్రమం ఘన విజయాన్ని సాధించింది.**



కార్యక్రమం ప్రారంభమైనప్పటి నుంచి వైయస్ఆర్సీపీ కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలతో మమేకమయ్యారు. వారి సమస్యలను విన్నారు, అభిప్రాయాలను నమోదు చేశారు. రైతులు, మహిళలు, యువత, కార్మికులు, విద్యార్థులు ఇలా అన్ని వర్గాల ప్రజలు స్వఛ్ఛందంగా ముందుకు వచ్చి సంతకాలు చేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఈ కార్యక్రమానికి లభించిన స్పందన పార్టీపై ప్రజలకు ఇంకా విశ్వాసం ఉందని స్పష్టం చేసింది.

ఈ కోటి సంతకాల కార్యక్రమం కేవలం రాజకీయ కార్యక్రమం మాత్రమే కాదు, ప్రజల భావోద్వేగాలను ప్రతిబింబించిన ఒక ఉద్యమంగా మారింది. విద్యా వ్యవస్థలో లోపాలు, వైద్య సేవలపై భారం, రైతులకు గిట్టుబాటు ధరల సమస్య, నిరుద్యోగం, మహిళల భద్రత, ధరల పెరుగుదల వంటి అనేక అంశాలపై ప్రజలు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ విధంగా సేకరించిన ప్రజాభిప్రాయాలు రాబోయే రోజుల్లో పార్టీ కార్యాచరణకు మార్గదర్శకంగా నిలవనున్నాయి.

ఇప్పుడు వైయస్ జగన్ మరింత దూకుడుగా ముందుకు సాగాలని నిర్ణయించుకున్నారు. కోటి సంతకాల కార్యక్రమం ద్వారా వచ్చిన ప్రజా మద్దతుతో, రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇతర కీలక అంశాలపై కూడా పార్టీ ఉద్యమాలను మరింత ఉధ ృతం చేయాలని ఆయన నిర్ణయించారు. ముఖ్యంగా రైతు వ్యతిరేక విధానాలు, పెరుగుతున్న నిత్యావసర ధరలు, నిరుద్యోగ యువత సమస్యలు, విద్యా-వైద్య ..మిగతా 2లో



## రైల్వే ఛార్జీల బాదుడు

సుదూర ప్రయాణికులకు ఖర్చు

215 కి. మీ. దాటితే పైసా అదనం

మెయిల్, ఎక్స్ ప్రెస్, ఏసీ కేటగిరీలో రూ. 2 పైసలు

ఏడాదిలో రెండోసారి చార్జీలు పెంపు

ప్రత్యేక ప్రతినిధి, జయజయహే:

దేశంలో ప్రతిరోజూ కోట్ల మంది రైళ్లలో ప్రయాణిస్తుంటారు. ఎందుకంటే తక్కువ ధర, అధిక సౌకర్యవంతమైనది. రైల్వేను సామాన్యుల వాహనంగా పరిగణిస్తారు. కానీ రైల్వే శాఖ తమ ప్రయాణికులకు బ్యాడ్ న్యూస్ చెప్పింది. భారతీయ రైల్వే రైలు ఛార్జీలు పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఇది సుదూర ప్రయాణాలు చేసేవారిపై నేరుగా ప్రభావాన్ని చూపుతుంది. రైల్వే ప్రకారం డిసెంబర్ 26 నుండి రైళ్ల ఛార్జీలలో మార్పులు అమలు కానున్నాయి. ఈ నిర్ణయం తర్వాత, అనేక మార్గాలలో ప్రయాణాలు గతంలో కంటే ఖరీదైనది కావచ్చు. అయితే, రైల్వే చిన్న దూర ప్రయాణికులను ద ృష్టిలో ఉంచుకుని 215 కిలోమీటర్ల వరకు జర్నీకి ఛార్జీలు పెంచకూడదని నిర్ణయించింది. అంటే, రోజువారీ ప్రయాణికులకు ప్రస్తుతం ఎలాంటి ఇబ్బంది ఉండదు. కానీ సుదూర ..మిగతా 2లో

# టీడీపీ సారథుల ఖరారు

25 జిల్లాలకు కొత్త అధ్యక్షుల ప్రకటన

బీసీలకు 8, ఎస్సీలకు 4, ఎస్టీ,మైనార్టీలకు చెరొకటి

11 జిల్లాల్లో ఓసీలకు పదవులు

సోషల్ ఇంజనీరింగ్ లో పదవుల పందేరం

విశాఖ జిల్లాకు చోడే పట్టాభిరాం

అనకాపల్లికి తాతాయ్యబాబుకు పగ్గాలు

(అమరావతి, జయజయహే)

తెలుగుదేశం పార్టీ లోక్‌సభ నియోజకవర్గ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కార్యవర్గాన్ని పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల పోస్టులకు వచ్చిన ప్రతిపాదనలను వడపోసి, వివిధ సామాజిక సమీకరణాల్ని ద ృష్టిలో ఉంచుకుని ఈ మేరకు జాబితాను ఖరారు చేశారు. మొత్తం 25 మంది అధ్యక్షుల్లో 14 బడుగు బలహీన వర్గాలకే కేటాయించడం విశేషం. మొత్తం 25 మంది పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుల జాబితాలో బీసీలు 8, మైనార్టీ 1, ఎస్సీలు 4, ..మిగతా 2లో



## వీబీ - జీ రామ్ జీ బిల్లుకి ఆమోదం

గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన రాష్ట్రపతి

(న్యూఢిల్లీ, జయజయహే)

వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్- గ్రామీణ్' (వీబీ-జీ రామ్ జీ) బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదం తెలిపారు. దీంతో ఈ బిల్లు చట్టంగా మారింది. ఈ విషయాన్ని ఈ విషయాన్ని గ్రామీణాభివ ృద్ధి మంత్రిత్వ శాఖ వెల్లడించింది. గతంలో 100 రోజుల పని హామీ కల్పించిన మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ చట్టం (ఎంజీఎన్ఆర్ఈజీఏ) స్థానంలో దీనిని తీసుకొచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో అవసరమైనవారికి ఏడాదిలో 125 రోజుల పాటు పని కల్పించే ఉద్దేశంతో కేంద్రం ఈ బిల్లును ..మిగతా 2లో



## కొండెక్కిన కోడి గుడ్డు

రికార్డు స్థాయికి ధర

తాజాగా రూ. 7. 30కి చేరిక

రిటైల్ మార్కెట్ లో రూ. 8కి అమ్మకం

(అమరావతి, జయజయహే)

సామాన్యుడికి ఎప్పుడూ తక్కువ ధరలో అందుబాటులో ఉండే కోడి గుడ్ల ధరలు భగ్గుమంటున్నాయి. ఇటీవల వీటి ధరలు ఆమాంతం పెరుగుతూనే ఉన్నాయి. కొద్ది నెలలుగా పెరుగుతూ వస్తున్న గుడ్ల ధరలు బ్రేకుల్లేకుండా కొనసాగుతూనే ఉన్నాయి. కొద్ది నెలల క్రితం బహిరంగ మార్కెట్‌లో రూ. 5గా ఉన్న ..మిగతా 2లో


# గ్రౌండ్ లెవల్ స్ట్రాంగ్..!

జనసేనపై పవన్ ఫోకస్.. నామినేటెడ్ నేతలకు డైరక్షన్స్

కార్యాచరణ సిద్ధం చేసిన పవన్

ప్రత్యేక ప్రతినిధి, జయజయహే:

డిప్యూటీ సీఎంగా, పలు శాఖలకు మంత్రిగా బాధ్యత నిర్వహిస్తూ..మరోవైపు జనసేన పార్టీ అధినేతగా..తన మార్క్ డెసిషన్స్ తీసుకుంటున్నారు పవన్ కల్యాణ్. ఏపీలో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత జనసేన పార్టీని గ్రౌండ్ లెవల్‌లో మరింత బలోపేతం చేయడంపై ప్రత్యేక ద ృష్టి పెట్టారు. ఎన్నికల్లో సాధించిన అఖండ విజయాన్ని కేవలం అధికారానికే పరిమితం చేయకుండా, పార్టీ క్యాడర్‌ను గ్రౌండ్ నుంచి పటిష్టం చేసి..తిరుగులేని శక్తిగా మార్చాలన్న వ్యూహంతో ఉన్నారట. ఈ క్రమంలోనే ఈ నెల 22న మంగళగిరిలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో భారీ స్థాయిలో ఒక కీలక సమావేశం నిర్వహించబోతున్నారు. ఈ మీటింగ్‌లో ఇటీవల నామినేటెడ్ పదవులు పొందిన నేతలకు ప్రాధాన్యత ఇస్తూ, పార్టీ భవిష్యత్ కార్యాచరణను సిద్ధం చేయనున్నారు. ఇప్పటివరకు నియోజక వర్గంలో చేపట్టిన అభివ ృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు, ఆన్ గోయింగ్ ప్రాజెక్ట్స్ వివరాలు, నియోజకవర్గంలో ఉన్న సమస్యలతో పాటు పార్టీ కార్యక్రమాల నిర్వహణపై



చర్చించారు. ఎమ్మెల్యేలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని కూడా ఆదేశించారు. ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారంపై స్పెషల్ ఫోకస్ పెట్టాలని సూచించారు. కూటమి పార్టీలు టీడీపీ, బీజేపీ నేతలతో కలుపుకుని పోవాలని డైరెక్షన్స్ ..మిగతా 2లో

## ఆర్ఎస్ఎస్‌కు... రాజకీయ ఎజెండా లేదు

బిజెపి దృష్టి కోణంలో ఆర్ఎస్ఎస్‌ను చూడటం తగదు

హిందువుల రక్షణ అభివృద్ధి కోసమే ఆర్ఎస్ఎస్ పనిచేస్తుంది

ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్

ప్రత్యేక ప్రతినిధి, జయజయహే:



రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌కు ఎటువంటి రాజకీయ అజెండా లేదని ఆ సంస్థ చీఫ్ మోహన్ భాగవత్ అన్నారు. ఆదివారం కోల్‌కతాలో జరిగిన సంఘ్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సంఘ్ గమ్యాలను బీజేపీ దృష్టికోణంతో చూస్తున్నారని ఇది చాలా తప్పని మోహన్ భాగవత్ హెచ్చరించారు. ప్రస్తుతం కాషాయపార్టీ హవా దేశవ్యాప్తంగా నడుస్తోంది. వరుసగా మూడోసారి గెలిచి కేంద్రంలో అధికారం ఏర్పాటు చేయడంతో పాటు చాలా రాష్ట్రాల్లో అధికారంలో ఉంది. అయితే చాలా మంది బీజేపీకి బ్యాక్‌గ్రౌండ్‌లో ఆర్ఎస్ఎస్ ..మిగతా 2లో

For a pure tomorrow..

# అక్రమ చొరబాట్లను ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్



**ప్రత్యేక ప్రతినిధి, జయజయహే:**

దేశవ్యతిరేక కార్యకలాపాలతో పాటు అక్రమంగా బంగ్లా దేశీయులు భారత్‌లోకి స్థిరపడేందుకు సాయం చేస్తున్నారంటూ కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. కాంగ్రెస్ హయాంలో రైతుల కష్టాలను వినే నాథుడే లేకుండాపోయాడని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాతే రైతు సమస్యలను పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. అసోంలో రెండో రోజూ పర్యటించిన ప్రధాని మోదీ, డిబ్రూగడ్‌లో రూ. 10 వేల 601 కోట్ల వ్యయంతో నిర్మించతలపెట్టిన బ్రౌన్ ఫీల్డ్ యూరియా ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. 'ది అస్సాం వ్యాలీ ఫెర్టిలైజర్ కంపెనీ లిమిటెడ్' 2030 నాటికి ఏటా 12.7లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఈ యూరియా ప్లాంట్‌ను నిర్మించనుంది. కాంగ్రెస్ పాలనలో సాంకేతికత పాతదైపోయి ఎరువుల ప్లాంట్‌లు మూతపడినప్పటికీ పట్టించుకోలేదని ప్రధాని దుయ్యబట్టారు. 2014లో దేశంలో యూరియా ఉత్పత్తి 225 లక్షల మెట్రిక్ టన్నులు ఉండగా పది, 11 ఏళ్లు కష్టపడిన తర్వాత అది 306 లక్షల మెట్రిక్ టన్నులకు చేరిందని మోదీ వివరించారు."అసోం మాదిరిగానే దేశంలోని ఇతర రాష్ట్రాల్లోనూ అనేక యూరియా పరిశ్రమలు మూతపడ్డాయి. యూరియా కోసం రైతులు బార్లు తీరేవారు. యూరియా దుకాణాల్లో పోలీసులను మోహరించేవారు. రైతులపై లాఠీఛార్జ్ చేసేవారు. కాంగ్రెస్ చెడగొట్టిన ఈ వ్యవస్థలను సరిచేసేందుకు మా ప్రభుత్వం మొత్తం శక్తినంతా ఉపయోగిస్తోంది. ఎంతచేసినా సరే 11 ఏళ్ల తర్వాత కూడా ఇంకా మేము చేయాల్సింది చాలా ఉండిపోయింది. కాంగ్రెస్ పాలనలో యూరియా పరిశ్రమలు మూతపడ్డాయి. మా ప్రభుత్వం గోరఖ్‌పూర్, సింద్రీ, బరౌనీ, రామగుండం వంటి అనేక ప్లాంట్లను తిరిగి ప్రారంభించింది. ఈ చర్యల వల్ల యూరియా రంగంలో స్వయం స్వావలంబన సాధించే దిశగా బలమైన అడుగులు పడుతున్నాయి. అసోంలోకి బంగ్లాదేశ్ అక్రమ చొరబాటుదారులు రావడం వారికి కావాలి. ప్రతిపక్ష పార్టీకి అసోం ప్రజల అస్థిత్వం, గౌరవంపై ఆందోళన లేదు. అధికారంలోకి రావడమే కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకుంది. అందుకోసమే ఓటర్ జాబితా సవరణను కాంగ్రెస్ వ్యతిరేకిస్తోంది. నేను ఏదైనా మంచి చేద్దాం అనుకుంటే కాంగ్రెస్ దానికి అడ్డుపడుతుంది. అసోం ప్రజల ఆత్మగౌరవానికి, గుర్తింపును, భూమిని కాపాడేందుకు బీజేపీ ప్రభుత్వం పనిచేస్తుంది. అసోంను శక్తిమంతమైన రాష్ట్రంగా చేయడమే బీజేపీ ప్రభుత్వ లక్ష్యం. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అసోం యువత కలలు నిజం చేసేందుకు కృషి చేస్తోంది." అని నరేంద్ర మోదీ అన్నారు.

## సమరోత్సాహంలో.... వైయస్ఆర్సీపీ

మొదటి పేజీ తరువాయి...

రంగాల్లో ప్రభుత్వ వైఫల్యం, సామాజిక న్యాయానికి సంబంధించిన అంశాలపై రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపట్టేందుకు వైయస్ఆర్‌సీపీ సిద్ధమవుతోంది. వైయస్ జగన్‌కు ఉన్న పోరాట పటిమ, సహనశీలత, వెనక్కి తగ్గని స్వభావం గురించి రాష్ట్ర ప్రజలకు తెలిసిందే. గతంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొని నిలబడ్డ ఆయన, ఇప్పుడు కూడా అదే ధైర్యంతో ప్రజల తరఫున పోరాటానికి సిద్ధమవుతున్నారు. పార్టీ శ్రేణులకు ఆయన నాయకత్వం ఒక ప్రేరణగా మారింది. "ఇప్పుడు వైయస్ జగన్" అనే నినాదం కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది. ఈ రానున్న ఉద్యమాలు వైయస్ఆర్‌సీపీ ప్రతిఛాయను రాష్ట్రంలో మరింత బలపరుస్తాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం ద్వారా పార్టీ మళ్లీ ప్రజల నమ్మకాన్ని సంపాదించుకునే అవకాశం ఉందని వారు అంటున్నారు. మొత్తంగా కోటి సంతకాల కార్యక్రమం సూపర్ సక్సెస్ కావడంతో పాటు, వైయస్ఆర్‌సీపీకి కొత్త శక్తిని ఇచ్చింది. ప్రజల విశ్వాసమే తన అసలైన బలమని నమ్మే వైయస్ జగన్ నాయకత్వంలో, పార్టీ భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలతో రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషించనుందని చెప్పవచ్చు.

## కొండెక్కిన కోడి గుడ్డు

మొదటి పేజీ తరువాయి...

గుడ్డు ధర.. ఇటీవల రూ.6కి పెరిగింది. ఆ తర్వాత పెరుగుతూ వస్తూ ఏకంగా రూ.7.30కి చేరుకుంది. ఇప్పుడు ఏకంగా గుడ్డు ధర రూ. 8కు చేరుకుంది. గుడ్డు ధర ఇంతలా పెరగడం చరిత్రలో ఇదే ఆల్ టైం రికార్డుగా వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. గుడ్డు ధరలు భారీగా పెరగడంతో సామాన్యుల ఇంటి ఖర్చులు పెరుగుతున్నాయి. ఇప్పుడు హోల్‌సేల్ మార్కెట్లో ఒక్కో గుడ్డు ధర రూ.7.30గా ఉండగా.. రిటైల్ మార్కెట్‌లో రూ.8కి అమ్ముతున్నారు. ఇక 30 గుడ్లు గతంలో రూ.160 నుంచి రూ.170 వరకు ధర పలకగా.. ఇప్పుడు రూ.210 నుంచి రూ.220కి చేరుకుంది. మరో రెండు నెలల పాటు ఇవే ధరలు కొనసాగే అవకాశముందని, ఇప్పట్లో తగ్గే అవకాశం లేదని వ్యాపారులు చెబుతున్నారు. తక్కువ ధరకే లభించే గుడ్ల ధరలు ఒకేసారి పెరగడంతో సామాన్యులు షాక్ అవుతున్నారు. గుడ్లు అనేవి ప్రతీ ఇంట్లో డైలీ డైట్‌లో వాడుతూ ఉంటారు. ఇప్పుడు వాటి ధరల పెరుగుదల సామాన్యులపై ప్రభావం చూపనుంది. అటు చికెన్ ధరలు కూడా భారీగా పెరుగుతున్నాయి. మొన్నటివరకు కేజీ చికెన్ రూ.230కి లభించగా.. ఇప్పుడు రూ.270 వరకు ఉంది. ఇక నాటు కోడి గుడ్లు అయితే ఒక్కొకటి రూ.15గా ఉంది. అటు గుడ్ల ధరలు ఒక్కసారిగా పెరగాడం వెనుక అనేక కారణాలు వ్యాపారుల నుంచి వినిపిస్తున్నాయి. గుడ్లకు డిమాండ్ బాగా పెరిగిందని, కానీ దానిని తగ్గట్లు ఉత్పత్తి లేదని అంటున్నారు. అలాగే దాణా, మక్కలు, చేపపొట్టు వంటి ఖర్చులు కూడా ఫారం ఉత్పత్తిదారులకు పెరిగిపోయాయి. ధరలు పెరగడానికి ఇవే కారణాలుగా చెబుతున్నారు.

## వీబీ - జీ రామ్ జీ బిల్లుకి ఆమోదం

మొదటి పేజీ తరువాయి...

తీసుకొచ్చారు. ఈ బిల్లును ఇటీవల జరిగిన శీతాకాల సమావేశాల్లో ప్రవేశపెట్టారు. ముందు లోక్‌సభలో ప్రవేశపెట్టగా విపక్షాలు నిరసనలు చేపట్టాయి. ఈ ఆందోళనల మధ్యే డిసెంబర్ 18న లోక్‌సభలో వీబీ జీ రామ్ జీ బిల్లుకు ఆమోదం పొందింది. తగినంత సమయం ఇవ్వకుండా హడావుడిగా బిల్లులకు ఆమోదం తెలపడం అప్రజాస్వామికమంటూ విపక్షాలు ఉభయసభల్లోనూ నిరసన తెలిపాయి. రెండు దశాబ్దాలుగా అమల్లో ఉన్న ఎంజీనరేగా చట్టాన్ని రద్దుచేయడం సరికాదంటూ ఆందోళన చేపట్టాయి. లోక్‌సభలో స్పీకర్ స్థానం వద్దకు వెళ్లి బిల్లు ప్రతుల్ని చించి విసిరేశాయి. ఈ బిల్లుపై దేశవ్యాప్తంగా నిరసనలు కూడా చేపట్టాయి. రూ.10-11 లక్షల కోట్లను కేవలం కూలీలకిచ్చే వేతనాలపై ఖర్చుపెట్టడం కాకుండా శాశ్వత ఆస్తుల్ని సమకూర్చాలనే ఉద్దేశంతో, ఎంతో లోతుగా చర్చించాకే బిల్లు తయారుచేశామని కేంద్ర మంత్రి చౌహాన్ విపక్షాలకు వివరణ ఇచ్చారు.అదే రోజు అర్ధరాత్రి దాటకా రాజ్యసభలో కూడా బిల్లుకు ఆమోదం లభించింది. అనంతరం ఈ బిల్లును రాష్ట్రపతి వద్దకు పంపగా డిసెంబర్ 21న ఆదివారం ద్రౌపది ముర్ము ఆమోదముద్ర వేశారు. దీంతో రెండు దశాబ్దాలు పాటు ఉన్న ఎంజీనరేగా స్థానంలో వీజీ జీ రామ్ జీ వచ్చింది.

## టీడీపీ సారథుల ఖరారు

మొదటి పేజీ తరువాయి...

ఎస్టీ 1, ఉండగా మిగిలిన 11మంది ఓసీలు ఉన్నారు. 5 గురు మహిళలకు చోటు కల్పించారు. జిల్లా పార్టీ అధ్యక్షులుగా పిలవబడే తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులను అధినేత చంద్రబాబు ప్రకటించారు. ఆ జాబితా పరిశీలిస్తే, శ్రీకాకుళం పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులుగా మోదవలస రమేశ్, ప్రధాన కార్యదర్శిగా పీరికట్ల విఠల్ రావు నియమితులయ్యారు. విజయనగరానికి కిమిడి నాగార్జున, ప్రసాదుల వరప్రసాద్‌లు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా నియమితులయ్యారు. అరకు(ఎస్టీ) పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులుగా మోజోరు తేజోవతి, ప్రధాన కార్యదర్శిగా దత్తి లక్ష్మణరావు ఎంపికయ్యారు. విశాఖపట్నం పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడుగా చోడే వెంకట పట్టాభిరాం, ప్రధాన కార్యదర్శిగా లొడగల కృష్ణకు బాధ్యతలు ఇచ్చారు.

అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షులుగా బత్తుల తాతయ్య బాబు, ప్రధాన కార్యదర్శిగా లాలం కాశి నాయుడు ఎంపికయ్యారు. అమలాపురం జిల్లా పార్టీ అధ్యక్షుడుగా గుత్తల సాయి, ప్రధాన కార్యదర్శిగా పాలం రాజు నియమితులయ్యారు. కాకినాడ జిల్లా పార్టీ అధ్యక్షులుగా జ్యోతుల నవీన్, ప్రధాన కార్యదర్శిగా పెంకే శ్రీనివాస్ బాబా ఎంపికయ్యారు. రాజమండ్రి జిల్లా పార్టీ అధ్యక్షుడుగా బొడ్డు వెంకట రమణ చౌదరి, ప్రధాన కార్యదర్శిగా కాసి నవీన్‌లకు బాధ్యతలు అప్పగించారు. ఏలూరు పార్టీ అధ్యక్షుడుగా బడేటి రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా ముత్తారెడ్డి జగ్గవరపు నియమితులయ్యారు. నర్సాపురం జిల్లా పార్టీ అధ్యక్షుడుగా మంతెన రామరాజు, ప్రధాన కార్యదర్శిగా పితాని మోహన్ రావు ఎంపికయ్యారు.

సోషల్ ఇంజనీరింగ్‌లో భాగంగా బడుగులకు ఎక్కువ పదవుల కేటాయించారు. క్షేత్ర స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేలా పదవుల కేటాయింపు జరిగింది. పార్టీ విధేయులకు పెద్ద పీట వేస్తూ నేతలు, కార్యకర్తల అభిప్రాయాలకు అనుగుణంగా పదవులు భర్తీ చేశారు. 25 పార్లమెంట్ అధ్యక్ష స్థానాలకు 14 పార్లమెంట్ పార్టీ అధ్యక్ష స్థానాలను బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు కేటాయించారు. 5గురు మహిళలకు పార్లమెంట్ అధ్యక్ష స్థానాలు దక్కాయి. మోజోరు తేజోవతి, గద్దె అనూరాధ, పనబాక లక్ష్మీ, గుడిశె కృష్ణమ్మ, గౌరు చరితా రెడ్డిలు పార్లమెంట్ అధ్యక్ష బాధ్యతలు నిర్వర్తించనున్నారు. సీనియర్, జూనియర్ కాంబినేషన్లో ఈ పదవుల కేటాయింపు జరిగింది. నలుగురు ఎమ్మెల్యేలు, ఒక ఎమ్మెల్సీకి పార్లమెంట్ అధ్యక్ష పదవులు దక్కాయి. ఈ జాబితాలో బడేటి రాధాకృష్ణ, ఉగ్ర నరసింహారెడ్డి, గౌరు చరితా రెడ్డి, ఎంఎస్ రాజు, బీదా రవిచంద్ర యాదవ్ లు ఉన్నారు. కీలక పార్లమెంట్ నియోజకవర్గాల బాధ్యతలను సీనియర్ నేతలకు అప్పగించారు. నెల్లూరు పార్లమెంట్‌కు బీదా రవిచంద్ర, విజయవాడకు గద్దె అనూరాధ, తిరుపతి పార్లమెంటుకు పనబాక లక్ష్మీల నియామకం జరిగింది. గోదావరి జిల్లాల్లో సామాజిక సమీకరణాల ఆధారంగా పదవుల కేటాయించారు. క్షత్రియ వర్గం నుంచి మంతెన రామరాజు, కాపు సామాజిక వర్గం నుంచి జ్యోతుల నవీన్, శెట్టి బలిజ సామాజిక వర్గం నుంచి గుత్తల సాయికి చంద్రబాబు పార్లమెంట్ అధ్యక్ష పదవులిచ్చారు. త్రిసభ్య కమిటీ ఇటీవల ఖరారు చేసిన జాబితాలో అయిదుగురు పేర్లు మారాయి. దాదాపు ఖరారైన జాబితా మీడియా ద్వారా బయటకు వచ్చాక పలు చోట్ల నేతల నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. అందుకనుగుణంగా 5చోట్ల పేర్లు మార్పు జరిగినట్లు తెలుస్తోంది. అనకాపల్లి, కర్నూలు, నంద్యాల, నరసరావుపేట, అనంతపురంలలో గతంలో దాదాపు ఖరారైన పేర్లలో మార్పు జరిగింది.

## వానప్రస్థ వృద్ధాశ్రమంలో జగన్ జన్మదిన వేడుకలు





**ముఖ్య అతిధిగా కె కె రాజు**

**విశాఖపట్నం (జయ జయహే)**

మాజీ సీఎం వైస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వాన ప్రస్థ వృద్ధాశ్రమమంలో కేక్ కటింగ్ మరియు అన్న సమారాధన కార్యక్రమం 26 వార్డ్ వైస్సార్సీపీ సీనియర్ నాయకుడు, మాజీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ బొడ్డేటి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి విశాఖ జిల్లా వైఎస్సార్ సీపీ అధ్యక్షులు మరియు ఉత్తర నియోజక వర్గ సమన్వయకర్త కె కె రాజు చేతుల మీదుగా కేకే కటింగ్ మరియు వృద్ధులకు అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో 26 వ వార్డు అధ్యక్షులు కర్రి రామా రెడ్డి,26 వ వార్డు పరిశీలకులు భోగవిల్లి గోవింద్, విజయ్ పాల్, ఇరోతి ప్రకాశ్, వెంకట సూరి, రాయ్ ,వీరేంద్ర, రమా దేవి,సుశీల,లలిత కుమారి, గొర్లె లక్ష్మి, హమీదా, 26 వ వార్డు కార్యకర్తలు మరియు అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.



## ఆర్ఎస్ఎస్‌కు... రాజకీయ ఎజెండా లేదు

మొదటి పేజీ తరువాయి...

పనిచేస్తుందంటుంటారు. ఆర్ఎస్ఎస్, బీజేపీ రెండింటి భావజాలాలు దాదాపు ఒకటే అని అంటుంటారు. అయితే ఆర్ఎస్ఎస్ చీఫ్ ఈ మేరకు సంచలన ప్రకటన చేశారు. స్వయంసేవక్ సంఘ్ భావనలను సంకుచిత భావజాలంతో చూడడం చాలా తప్పని మోహన్ భగవత్ అన్నారు. "చాలా మంది బీజేపీ దృష్టితో సంఘ్‌ని చూస్తారు. ఇది చాలా తప్పు. ఆర్ఎస్ఎస్‌కు ఎటువంటి రాజకీయ ఉద్దేశం లేదు. కేవలం హిందూ సమాజం రక్షణ అభివృద్ధి కోసమే ఆర్ఎస్ఎస్ పనిచేస్తుంది". అని ఆయన తెలిపారు. సంఘ్ ప్రజలను ఉన్నతమైన వ్యక్తులుగా మారేలా చేస్తోందని వారిలో నైతిక విలువలు పెంపొందించేలా శిక్షణ ఇస్తుందని ఆయన తెలిపారు. తద్వారా వారు భారతదేశ గౌరవాన్ని పెంపొందించడంతో పాటు దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతారని అన్నారు. సంఘ్ కార్యకలాపాలన్ని దేశం బాగు కోసం హిందు సమాజ రక్షణ కోసం ఉంటాయి. అయితే చాలా మంది సంఘ్‌ను ముస్లిం వ్యతిరేకిగా భావిస్తారని కాని అది అవాస్తవమని తెలిపారు. భారత్ మరోసారి విశ్వగురుగా మారుతుందని ఆ విధంగా సమాజాన్ని రూపొందించడం ఆర్ఎస్ఎస్ బాధ్యతని మోహన్ భాగవత్ పేర్కొన్నారు.



## రైల్వే ఛార్జీల బాదుడు

మొదటి పేజీ తరువాయి...

ప్రయాణాలు చేసే వారి ఖర్చు పెరుగుతుంది. కానీ కొంతలో కొంత ఉపశమనం ఏంటంటే తక్కువ దూరం ప్రయాణం చేసేవారికి ఛార్జీలు పెరగలేదు. సుదూర ప్రయాణాలు చేసేవారికి సైతం నామ మాత్రం ఛార్జీలు పెంచారు.

రైల్వే ఛార్జీల పెంపుపై శాఖ కీలక ప్రకటన చేసింది. ఛార్జీల పెంపు 215 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరం ప్రయాణాలకు మాత్రమే వర్తిస్తుంది. సాధారణ కేటగిరీలో ఇప్పుడు ప్రతి కిలోమీటరుకు 1 పైసా అదనంగా చెల్లించాలి. అయితే, మెయిల్, ఎక్స్‌ప్రెస్, ఏసీ కేటగిరీలలో ఈ పెంపు కిలోమీటరుకు 2 పైసలు ఉంటుంది. ఉదాహరణకు 1000 కిలోమీటర్ల ప్రయాణం విషయానికి వస్తే.. ఆ మార్గంలో నాన్-ఏసీ రైలులో ప్రయాణించే ప్రయాణికులు సుమారు 10 రూపాయలు అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. సంపూర్ణ క్రాంతి ఎక్స్‌ప్రెస్, వందే భారత్ ఎక్స్‌ప్రెస్, రాజధాని ఎక్స్ ప్రెస్ వంటి ప్రీమియం రైళ్లలో ప్రయాణించడానికి సుమారు 20 రూపాయలు ఎక్కువగా చెల్లించాలి. మొత్తంగా చూస్తే, ప్రయాణికుల జేబులపై పెద్దగా భారం మోపలేదు. కానీ గతంలో కంటే టికెట్ కోసం కొంచె ఎక్కువ మొత్తం చెల్లించాల్సి వస్తుంది. కానీ స్వల్ప పెరుగుదల కూడా సామాన్యులపై కొంచెం ప్రభావం చూపుతుంది. రైల్వే ఛార్జీల పెంపుతో పాటు ప్రయాణికులకు ఉపశమనం కూడా ఇచ్చింది. కొత్త నిబంధనల ప్రకారం, సాధారణ కేటగిరీలో 215 కిలోమీటర్ల వరకు ప్రయాణించే వారికి ఎటువంటి అదనపు ఛార్జీలు వసూలు చేయరని స్పష్టం చేసింది. ఇది రోజువారీ రైలు ప్రయాణికులకు, చిన్న దూర ప్రయాణికులపై ప్రభావం చూపదు. ఆఫీసు, చదువు కోసం లేదా చిన్న పట్టణాల మధ్య రాకపోకలు చేసేవారిపై టికెట్ ఛార్జీల పెంపు ప్రభావం ఉండదు. గడిచిన పదేళ్లలో రైల్వే తన నెట్‌వర్క్‌ను, మౌలిక సదుపాయాలను భారీగా విస్తరించింది. మెరుగైన సేవలు అందించడానికి సిబ్బంది సంఖ్యను పెంచాల్సిన అవసరం ఏర్పడింది. సిబ్బంది సంఖ్య పెరగడం వల్ల ఖర్చులు 1,15,000 కోట్ల రూపాయల మేర పెరిగాయి. పెన్షన్ల కోసం చేసే ఖర్చు కూడా 60 వేల కోట్లకు చేరింది. మొత్తంగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో రైల్వే నిర్వహణ వ్యయం 2,63,000 కోట్లకు చేరుకుంది. ఇటీవల దీపావళి, ఇతర పండుగల సందర్భంగా ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే 12,000 కంటే ఎక్కువ ప్రత్యేక రైళ్లను నడిపినట్లు గుర్తు చేసింది.

### ఏడాదిలో రెండోసారి ధరల పెంపు

2025లో రైల్వేశాఖ ఛార్జీలను పెంచడం ఇది రెండోసారి. అంతకుముందు జూన్ నెలలో ధరల పెంపు నిర్ణయం తీసుకోగా, జూలై 1, 2025 నుండి అమలులోకి వచ్చాయి. ఆ నిర్ణయం జరిగిన 5 నెలల వ్యవధిలోనే రైల్వే మరోసారి ప్రయాణ ఛార్జీలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఈ ఛార్జీల పెంపు ద్వారా ఈ ఏడాది రైల్వేకు అదనంగా 600 కోట్ల ఆదాయం సమకూరనుంది. కొత్త నిబంధనల ప్రకారం, 500 కిలోమీటర్ల లోపు ప్రయాణించే నాన్-ఏసీ కోచ్ ప్రయాణికులు ఇప్పుడు అదనంగా 10 రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది.

## గ్రౌండ్ లెవల్ స్ట్రాంగ్..!

మొదటి పేజీ తరువాయి...

ఇచ్చారట. సేమ్‌టైమ్ పార్టీ బలోపేతం కోసం చర్యలు తీసుకోవాలని చెప్పారట. కూటమిలోనే ఉంటూ సొంతంగా మరింత బలపడేందుకు ప్రయత్నించాలని ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారట పవన్.

అధికారంలోకి వచ్చి 18 నెలలు అయిపోవడంతో..పార్టీ నిర్మాణంపై కాన్సన్‌ట్రేట్ చేయాలని భావిస్తున్నారట పవన్ కల్యాణ్. రాబోయే ఎన్నికల నాటికి గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు క్యాడర్, లీడర్ల బలోపేతం..ఎక్కడికక్కడ స్ట్రాంగ్ లీడర్లు..సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసే కార్యకర్తలను తయారు చేసుకోవాలని ఫిక్స్ అయిపోయారట. జనసేన బలమైన ప్రాంతీయ పార్టీగా నిలదొక్కుకునేలా వ్యూహాలు, యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నారట. అందులో భాగంగా నామినేటెడ్ పదవులు పొందిన నేతలతో భేటీ..ఎమ్మెల్యేలతో వన్ టు వన్ మీటింగ్ పెడుతున్నారని అంటున్నారు. త్వరలో నియోజకవర్గ స్థాయిలో క్యాడర్, లీడర్లకు శిక్షణా తరగతులు కూడా నిర్వహించే ఆలోచనలో కూడా ఉన్నారు. ఏదైనా బిజీ షెడ్యూల్‌లో కూడా పవన్ పార్టీ కోసం టైమ్ కేటాయిస్తుండటంతో..జనసేన కార్యకర్తలు ఫుల్ హ్యాపీగా ఫీల్ అవుతున్నారట.

# నగ్నత్వం పేరిట మోసం

(సి.హెచ్.ప్రతాప్)



డిజిటల్ సాంకేతికత మన జీవితాలను సులభతరం చేసినంత మాత్రాన, అదే సాంకేతికత నేరగాళ్ల చేతుల్లో ప్రమాదకర ఆయుధంగా మారుతున్న వాస్తవాన్ని తాజాగా వెలుగులోకి వచ్చిన ఒక ఘటన మరోసారి రుజువు చేసింది. క్షణిక ఆకర్షణ, క్షణిక అజాగ్రత్తుఇవే నేటి సైబర్ నేరాలకు ఇంధనంగా మారుతున్నాయి. పరువు పోతుందనే భయాన్ని ఆసరాగా చేసుకుని, అమాయకులను ఆర్థికంగా, మానసికంగా నాశనం చేసే 'న్యూడ్ వీడియో కాల్ స్కాం' సమాజంలో పెను హెచ్చరికగా నిలుస్తోంది.

హైదరాబాద్ గౌలిగూడ ప్రాంతానికి చెందిన ఓ యువకుడు ఈ క్రూరమైన మోసానికి బలయ్యాడు. నేరగాళ్ల వలలో చిక్కుకున్న అతడు ఏకంగా 3.41 లక్షల రూపాయలు కోల్పోయాడు. ఒకరోజు అర్ధరాత్రి దాటిన తరువాత, జ్యోతి గుప్తా అనే పేరుతో వచ్చిన ఒక వీడియో కాల్‌తో ఈ మోసం మొదలైంది. అవతలి వైపు ఉన్న యువతి నగ్నంగా మారుతూ, బాధితుడిని కూడా అదే విధంగా ప్రవర్తించేందుకు రెచ్చగొట్టింది. క్షణికావేశంలో, పరిణామాలపై ఆలోచించకుండా స్పందించిన ఆ యువకుడి క్షణాలే అతడి జీవితాన్ని తలకిందులు చేశాయి.

వీడియో కాల్ జరుగుతుండగానే ఆ దృశ్యాలను స్క్రీన్ రికార్డింగ్ చేసిన సైబర్ నేరగాళ్లు, కొద్దిసేపటికే అసలు ఆట మొదలుపెట్టారు. యూనిఫాం ధరించిన ఓ వ్యక్తి ఫోన్ చేసి తనను తాను 'పోలీస్ అధికారి విక్రం గోస్వామి'గా పరిచయం చేసుకున్నాడు. అసభ్య వీడియో కాల్ కేసు నమోదైందని, ఆ వీడియోలు తన వద్ద ఉన్నాయని బెదిరించాడు. వాటిని సోషల్ మీడియాలో వైరల్ చేసి పరువు తీస్తానని హెచ్చరించాడు. పరువు పోతుందనే భయం ముందు నిలవడంతో, బాధితుడు వారు అడిగినంత డబ్బు పంపేందుకు సిద్ధమయ్యాడు.

ఇక్కడితో కథ ముగియలేదు. కేసు సెటిల్ అయిన తరువాత డబ్బు రీఫండ్ అవుతుందని నమ్మించి మరికొంత వసూలు చేశారు. అనంతరం బ్యాంకు ఖాతా వివరాలు తెలుసుకుని, అందులోని నిల్వను కూడా పూర్తిగా కాజేశారు. చివరకు ఆ వీడియో కాల్‌లో పాల్గొన్న యువతి మరణించిందని, ఆ కేసు నుంచి తప్పించుకోవాలంటే ఇంకా భారీ మొత్తంలో చెల్లించాలని డిమాండ్ చేయడంతో బాధితుడు పూర్తిగా కుంగిపోయాడు. వేధింపులు మితిమీరడంతో చివరకు సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించాల్సి వచ్చింది.

ఈ ఘటన ఒక వ్యక్తి దురదృష్టం మాత్రమే కాదుబీ డిజిటల్ సమాజం ఎదుర్కొంటున్న ఘోర వాస్తవానికి ప్రతిబింబం. తెలియని నంబర్ల నుంచి వచ్చే వీడియో కాల్స్, సోషల్ మీడియా పరిచయాల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. ఏ పోలీస్ అధికారి కూడా ఫోన్ లేదా వీడియో కాల్ ద్వారా డబ్బులు వసూలు చేయరన్న మౌలిక సత్యాన్ని ప్రతి పౌరుడు గుర్తుంచుకోవాలి. బెదిరింపులకు భయపడకుండా, వెంటనే పోలీసులను సంప్రదించడమే సరైన మార్గం.

డిజిటల్ ప్రపంచంలో ఒక క్షణం అజాగ్రత్త జీవితం మొత్తాన్ని వెంటాడే మచ్చగా మారవచ్చు. పరువు భయాన్ని ఆయుధంగా చేసుకున్న నేరగాళ్లకు ఎదురొడ్డి నిలవాలంటే అవగాహన, ధైర్యం, చట్టపరమైన సహకారంఈ మూడింటి సమ్మేళనం అవసరం. సాంకేతికత మన భవిష్యత్తు అయితే, అప్రమత్తత మన రక్షణ కవచం. భయంతో కాదు, విజ్ఞతతో స్పందించినప్పుడే ఈ తరహా సైబర్ నేరాలకు చెక్ పెట్టగలం




## పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

### బీజేపీ రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్ డా.కేఎన్ఆర్

గాజువాక (జయ జయహే)

గాజువాక పాతకర్నవానిపాలెం సామాజిక భవనంలో పోలియో చుక్కల కేంద్ర ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజేపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్ గాజువాక ఇంచార్జ్ డా.కరణంరెడ్డి నరసింగరావు పాల్గొని. పిల్లలకు పోలియో చుక్కలు వేసారు. ఈ సందరేగా కేఎన్ఆర్ మాట్లాడుతూ పోలియో రహిత సమాజం దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని అన్నారు. పోలియో సోకకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ పిల్లలకు టీకాలు వేయించాలని సూచించారు. ఆదివారం రానివారిని గుర్తించి సోమ మంగళ వారాల్లో అంగన్వాడీ కార్యకర్తలు , సచివాల సిబ్బంది ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పూర్ణ, ఏఎన్ఎమ్ ముంతాజ్, నజియా తదితరులు పాల్గొన్నారు.



### బైరామూర్తి మహోత్సవం సందర్భంగా

## రోడ్డుకు మరమ్మత్తులు

అనంతగిరి: జయ జయహే.



అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం పెదకోట పంచాయితీ పరిధిలోని తొంకోట గ్రామం లో వెలసిన శ్రీ శ్రీ అమ్మవారు బైరామూర్తి పంచపాండవులు జాతర మహోత్సవం జనవరి 4వ తారీఖు జరుగుతుంది కానుక వచ్చే భక్తులకు రాకపోకలకు రోడ్డు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బంది పడతారని. గత తుఫాన్ కారణంగా మట్టి రోడ్డుకు గుంతలుగా ఏర్పడింది. స్వయంకృషితో మా గ్రామస్తులు గోతులు కప్పడం జరుగుతుంది. కావున కూటం ప్రభుత్వం మా రోడ్డు నిర్మించాలని అన్నారు. గ్రామానికి వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా కనీసం మట్టిరోడ్డు అయిన కల్పిస్తారని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మా సమస్యను అర్థం చేసుకుంటారని రహదారి సౌకర్యం కలిపిస్తారని మనవి చేసుకుంటున్నాం అని. తొంకోట గ్రామస్తులు వేడుకుంటున్నారు.

# సహకార ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి కృషి

చోడవరం డిసెంబర్ 21

అనకాపల్లి జిల్లా పిఎసిఎస్ ఉద్యోగులు యూనియన్ మహాజన సభ ఆదివారం చోడవరం మండలం వెంకన్నపాలెంలో నిర్వహించారు . ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు విశాఖపట్నం చైర్మన్ కోన తాతారావు హాజరయ్యారు. ఈ సందరేగా ఆయన మాట్లాడుతూ సహకార ఉద్యోగుల దీరెకాలిక సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేశారు. ముఖ్యంగా జీవో నెంబర్ 36 అమలు, సహకార ఉద్యోగులకు హెల్త్ ఇన్సూరెన్స్ మూడు లక్షలకు చేస్తానని, 2019 తర్వాత జాయిన్ అయిన ఉద్యోగుల పర్మనెంట్ చేయుటకు, పదవి విరమణ వయసు 62 సంవత్సరాలు అమలు గురించి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. అలాగే సహకార ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రిశ్రీ నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి శ్రీ



పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారాన్ని కృషి చేస్తానని తెలియజేశారు. ఈ సమావేశంలో అనకాపల్లి జిల్లా పిఎసిఎస్ ఉద్యోగుల యూనియన్ అధ్యక్షులు బొడ్డేటి లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి జి రమణ, ఉపాధ్యక్షులు గొంతెన అప్పారావు, లోవరాజు, బోర ఈశ్వరరావు, లక్ష్మణ్ కుమార్, గౌరవ అధ్యక్షులు నాగభూషణం స్వామి, జగన్ జిల్లాలో ఉన్న 250 మంది సహకార ఉద్యోగులు పాల్గొన్నారు.

# సమాజంలో పోలియో లేకుండా చేద్దాం!

మిన్నల్ రవి,భగత్

శ్రీకాళహస్తి,జయజయహే.

చిన్నపాటి నిర్లక్ష్యానికి పోలియో వంటి ప్రాణాంతక వ్యాధి బారిన పడకుండా చిన్నారులను రక్షించి, పోలియో రహిత సమాజంగా తీర్చిదిద్దడానికి పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొనాలని తెలుగుదేశం పార్టీ నాయకులు మిన్నల్ రవి మరియు గాజుల భగత్ పిలుపునిచ్చారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పోలియో రహిత రాష్ట్రంగా తీర్చిదిద్ది కమ్మ లక్ష్యంతో, చిన్నారుల ఆరోగ్య భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పల్స్ పోలియో కార్యక్రమాన్ని చంద్రబాబు నాయుడు తను అధికారంలో ఉన్న ప్రతీసారి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారని తెలియజేశారు.

ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరుకుంటున్నాను. ఇది ఒక సామాజిక ఉద్యమంగా చంద్రబాబు నాయుడు పాలనలో




కొనసాగుతుందని, గత ఐదు సంవత్సరాల జగన్మోహన్ రెడ్డి పాలనాకాలంలో ఎప్పుడూ కూడా పల్స్ పోలియో కార్యక్రమాన్ని చేపట్టిన దాఖలాలు లేవని గుర్తు చేశారు.

శ్రీకాళహస్తి పురపాలక సంఘం, 18 వ వార్డు సచివాలయ పరిధిలో పసి పిల్లలకు పోలియో చుక్కలు వేసే పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆదివారం నుండి ఎల్లుండి వరకు మూడు రోజులపాటు పల్స్ పోలియో కార్యక్రమం జరుగుతుందని, కాబట్టి తల్లిదండ్రులు ఎవరూ మిస్ కాకుండా తమ పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించడం మరచిపోవద్దని విన్నవించారు.

ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి,నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తిరుపతి పార్లమెంటు నాయకులు సయ్యద్ చాంద్ బాషా,గాజుల భగత్,నూర్ మహమ్మద్, భరత్,కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.




## పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ

అనకాపల్లి జయ జయహే

స్థానిక ఎన్టీఆర్ హాస్పిటల్ నందు ఏర్పాటుచేసిన పల్స్ పోలియో కార్యక్రమంలో అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పాల్గొనడం జరిగింది. ఆదివారం ఎన్టీఆర్ హాస్పిటల్ లేడీస్ డెలివరీ వార్డులో చంటి పిల్లలకు పల్స్ పోలియో మందు చుక్కలు వేయడం జరిగింది. అనంతరం అక్కడ వార్డులో ఉన్న డెలివరీ మహిళలను హాస్పటల్ వైద్య సదుపాయాలు, మధ్యాహ్నం భోజనం సక్రమంగా అందుతున్నాయ, బాగున్నాయా లేవా అని వారిని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు దాడి రత్నాకర్, వైద్య సిబ్బంది హాస్పిటల్ కమిటీ చైర్మన్ ఆళ్ల రామచంద్రరావు,తాడి రామకృష్ణ, అడ్వైజర్ కమిటీ మెంబర్ డాక్టర్ డి డి నాయుడు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## ఔషధ మొక్కలను కాపాడుకుందాం

- ప్రతి ఒక్కరూ ఆయుర్వేద సంపదను కాపాడాలి.
- ప్రతి ఆదివారం ఆంధ్రా యూనివర్సిటీలో ఆర్గానిక్ సంతను జయప్రదం చేయండి

విశాఖపట్నం (జయ జయహే)

ఔషధ మొక్కలను కాపాడుకుందాం అని భారతీయ కిసాన్ సంఘ్ జాతీయ కార్యదర్శి జలగం కుమారస్వామి పిలుపునిచ్చారు. ఆదివారం ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ఎ హబ్ వద్ద ప్రకృతి ఆధారంగా పండిన పంటల సంత లో ఆయన మాట్లాడారు. గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం తీసుకు వచ్చిన శతావరి గురించి అందరూ చర్చించిన తర్వాత ఆయన మాట్లాడారు. ప్రధానంగా ప్రతి ఒక్కరూ మన దేశీయ ఆయుర్వేద సంపదను కాపాడాలని కోరారు. ప్రతి పొలం లో అవసరమైన అన్ని ఆయుర్వేద వైద్యానికి అవసరమైన అన్ని మొక్కలు పెంచడం అవసరం అని వివరించారు. ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన రైతులు అందరూ ప్రతి ఆదివారం ఆంధ్రా యూనివర్సిటీలో నిర్వహించే ఆర్గానిక్ సంతను జయప్రదం చేయాలని కోరారు. జనవరి నెలలో ఆవు పేడ పిడకలతో బోగీ మంట వేయించడం జరుగుతుంది అని వివరించారు. ఈ కార్యక్రమంలో బోగీ మంట ను జయప్రదం చేయడానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. భోగి పిడకల కి తాము సహకరిస్తామని సంకల్ప ఆర్ట్ విలేజ్ ప్రతినిధి ఆకుల చలపతి రావు, మేంగో మేన్ అప్పాజీలు హామీ ఇచ్చారు. అలాగే పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగుతోంది అన్నారు. ఈ కార్యక్రమంలో గో ఆధారిత ప్రకృతి రైతులు సంఘం జిల్లా అధ్యక్షులు దాట్ల సుబ్రహ్మణ్య వర్మ, గేమ్ ఎన్ జి ఒ ప్రతి నిధి సుభాష్ , ప్రకృతి రైతులు రిషీ, నరేంద్ర, బాలాజీ, త్రినాథ్, శాంతి తదితరులు పాల్గొని మాట్లాడారు.



## పల్స్ పోలియో కార్యక్రమంలో గాలి మురళి నాయుడు

తొట్టంబేడు,జయజయహే.

తొట్టంబేడు మండలం కొణతనేరి గ్రామపంచాయతీలో మొదటి విడత పల్స్ పోలియో కార్యక్రమంలో పాల్గొని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వ ఆదేశాల మేరకు,శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సూచనల మేరకు చిన్నపిల్లల జీవితానికి ఐదు సంవత్సరాలలోపు పిల్లల నిండు జీవితానికి రెండు చుక్కలు చిన్నారులకు రెండు చుక్కలు వేసిన అనంతరం గాలి మురళి నాయుడు కూటమి ప్రభుత్వం అన్ని రంగాల్లో ప్రజా సేవలో తరిస్తుందని కొనియాడారు ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు గోగినేని భాస్కర్ నాయుడు , చిన్నపిల్లలకు రెండు చుక్కలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ అమ్మణమ్మ,సువార్త,కొణతనేరి అంగన్వాడీ టీచర్ గాలి దివ్యభారతి,అరుణ,సంధ్య ఆశా వర్కర్,గాలి సుధాకర్ నాయుడు, వసంతం ప్రకాష్ నాయుడు,గాలి బాలాజి, తదితరులు పాల్గొన్నారు.

For a pure tomorrow.. జయ జయహే

# బంగ్లాదేశ్‌లో మళ్ళీ రగులుతున్న మంటలు

(సి.హెచ్.ప్రతాప్) .

**డిసెంబర్ 19--20 తేదీల్లో బంగ్లాదేశ్ రాజకీయ రంగస్థలంపై చోటుచేసుకున్న పరిణామాలు ఆ దేశ ప్రజాస్వామ్య భవితవ్యానికే కాకుండా భారత్--బంగ్లా సంబంధాలకు కూడా తీవ్రమైన ఆందోళనను కలిగిస్తున్నాయి. 2024 విద్యార్థి ఉద్యమం వెలిగించిన ఆశాకిరణం నడుమ 'ఇన్‌కిలాబ్ మంచా' ప్రధాన ప్రతినిధి శరీఫ్ ఓస్మాన్ హదీ ప్రాణాలు కోల్పోవడం ఒక విషాద సంఘటన మాత్రమే కాదుబీ ఆ మరణానంతరం చెలరేగిన హింస దేశంలోని వ్యవస్థాగత పునాదులనే కదిలిస్తోంది.**



ఢాకాలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండగా తలపై తూటా దెబ్బ తగిలి తీవ్రంగా గాయపడిన 32 ఏళ్ల హదీ, విదేశీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించడం యువతలో ఉగ్ర ఆగ్రహాన్ని రగిల్చింది. ఇది ఒక వ్యక్తి మరణంగా కాకుండా, మార్పు కోసం మాట్లాడిన ఒక విప్లవ స్వరాన్ని అణిచివేసే ప్రయత్నంగా భావించబడింది. ఫలితంగా ఆందోళనలు విధ్వంసానికి దారి తీసి, హింస బహుముఖంగా విస్తరించింది.

హదీ మరణ వార్త వెలువడిన గంటల్లోనే దేశంలోని ప్రతిష్టాత్మక మీడియా సంస్థలైన ప్రథమ్ ఆలో మరియు ది డెయిలీ స్టార్ కార్యాలయాలపై దాడులు జరగడం ప్రజాస్వామ్యానికి భయంకర సంకేతం. ఫర్నిచర్, కంప్యూటర్లు ధ్వంసమవడం, భవనాలకు నిప్పు పెట్టడయి ఇవన్నీ నాలుగో స్తంభం (ప్రెస్) పై జరిగిన భౌతిక దాడులుగా నిలిచాయి. 27 ఏళ్ల చరిత్ర కలిగిన ప్రథమ్ ఆలో ప్రచురణను నిలిపివేయాల్సి రావడం, పత్రికా స్వేఛ్ఛ ఎంతటి ప్రమాదంలో ఉందో స్పష్టంగా చెబుతోంది.

ఈ అశాంతికి 'భారత వ్యతిరేకత' ముసుగు వేయడం మరింత ఆందోళనకరం. ఛయానౌత్, ఉదిచీ శిల్పగోష్ఠి' వంటి సంస్కృతి కేంద్రాలను భారతీయ సంస్కృతి ప్రచారకులుగా ముద్ర వేసి దాడులు చేయడం, బంగ్లాదేశ్ లౌకిక మూలాలపై నేరుగా దెబ్బ. చిట్టాగాంగ్లో భారత సహాయక కేంద్రం ముట్టడికి యత్నించడం, ఢాకాలో భారత దౌత్యవేత్తల నివాసాల చుట్టూ ఆందోళనకారులు చేరడయి ఇవన్నీ ద్వైపాక్షిక సంబంధాల క్షీణతకు సూచికలు. నేషనల్ సిటిజన్ పార్టీ వంటి శక్తులు భారత రాయబార కార్యాలయాన్ని మూసివేయాలన్న డిమాండ్లు చేయడం దౌత్యపరమైన సంక్షోభాన్ని మరింత లోతుగా నెడుతోంది.

వచ్చే ఏడాది ఫిబ్రవరి 12న జరగాల్సిన సార్వత్రిక ఎన్నికల భద్రతపై తీవ్ర సందేహాలు తలెత్తాయి. అశాంతి తీవ్రతను గమనిస్తే, స్వేఛ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడం పెద్ద సవాలుగా మారింది. మహమ్మద్ యూనస్ నేత ృత్వంలోని మధ్యంతర ప్రభుత్వం నిర్ణీత గడువులో ఎన్నికలు జరపాలన్న సంకల్పం ప్రకటించినా, క్షేత్రస్థాయిలో కొనసాగుతున్న రక్తపాతం, అస్థిరత ప్రజాస్వామ్య పునరుద్ధరణకు అడ్డంకులుగా నిలుస్తున్నాయి.

బంగ్లాదేశ్‌లోని ఈ పరిణామాలు ఆ దేశ అంతర్గత వ్యవహారాలకే పరిమితం కావుబీ అవి దక్షిణాసియా శాంతి స్థిరత్వానికే పరీక్షగా మారాయి. మత, రాజకీయ అతివాదాలను పక్కనపెట్టి ప్రజాస్వామ్య సంస్థలను, మీడియాను, దౌత్య సంబంధాలను కాపాడుకోవడం అత్యవసరం. విద్వేషం కాదువిజ్ఞతే మార్గం. రక్తపాతం పరిష్కారం కాదుబీ అది మరిన్ని సమస్యలకు నాంది మాత్రమే. హదీ వంటి యువ నాయకుల కలలు సాకారం కావాలంటే, శాంతి, స్వేఛ్ఛే, సంభాషణలే ఏకైక మార్గం.







## 'అప్నీ హద్ సే' టైటిల్ సాంగ్ వీడియోను విడుదల చేసిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్

హైదరాబాద్ (జయ జయహే)

ప్రసాద్ ల్యాబ్స్‌లో 'అప్నీ హద్ సే' సాంగ్ లాంచ్.. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే నవీన్ యాదవ్ (జుబ్లీహిల్స్) మహమ్మద్ నజీర్, రిఫత్ రజూర్ జంటగా నటించిన మెలోడియస్ మ్యూజిక్ వీడియో 'అప్నీ హద్ సే' హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో సినీ ప్రముఖుల మధ్య ఘనంగా విడుదలైంది. ఈ వేడుకకు జుబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై, సాంగ్‌ను లాంచ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, యువ ప్రతిభను ప్రోత్సహించడం సంతోషంగా ఉందని, సౌత్ లో హిందీ సినిమా చేయటం చాలా మంచి పరిణామం ఈ సినిమా మరియు వీడియో సాంగ్ మంచి విజయం సాధించాలని చిత్ర బ ృందానికి శుభాకాంక్షలు తెలిపారు.

**సాంగ్ విశేషాలు:**

నటీనటులు: ఈ మ్యూజిక్ వీడియోలో మహమ్మద్ నజీర్ హీరోగా నటించగా, రిఫత్ రజూర్ హీరోయిన్‌గా మెరిశారు. వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ సాంగ్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

గానం: బాలీవుడ్ ప్రముఖ గాయకుడు, 'ప్రియతమా' (మజిలీ) వంటి సూపర్ హిట్ సాంగ్స్ పాడిన అభయ్ జోధ్‌పుర్కర్ తన గాత్రంతో ఈ పాటను మరో స్థాయికి తీసుకెళ్లారు.

సినిమా మేకింగ్: అత్యున్నత నిర్మాణ విలువలతో, కళ్లకు రిచ్‌గా అనిపించే విజువల్స్‌తో ఈ వీడియో సాంగ్‌ను రూపొందించారు.

హీరో మహమ్మద్ నజీర్ మాట్లాడుతూ.. "మా 'అప్నీ హద్ సే' సాంగ్ లాంచ్ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కు మరియు అతిథులకు ధన్యవాదాలు. అభయ్ జోధ్‌పుర్కర్ వంటి గొప్ప సింగర్ మా పాట పాడటం మాకు గర్వకారణం. ప్రేక్షకులకు ఈ పాట కచ్చితంగా నచ్చుతుందని నమ్ముతున్నాను," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్ర బ ృందం, సినీ ప్రముఖులు మరియు రాజకీయ నాయకులు పాల్గొన్నారు.



# పోలియో చుక్కలు వేసిన గంటా





సాగర్ నగర్, డిసెంబర్ 21 (జయ జయహే)

జీవీఎంసీ 8 వ వార్డులోని సాగర్ నగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ పల్స్ పోలియో శిబిరంలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పాల్గొని, 5 ఏళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ 2014 నుంచి దేశంలో పోలియో జాడ లేనప్పటికీ.. ప్రతీ ఏడాది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం ద్వారానే ఆ వ్యాధి ఆనవాళ్లు లేకుండా చేయగలమని పేర్కొన్నారు. బిడ్డలకు పోలియో చుక్కలు వేయించడంలో తల్లిదండ్రులది కీలక పాత్రని తెలిపారు. నూరు శాతం లక్ష్యాన్ని సాధించాలని వైద్య సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఇంచార్జ్ జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, స్థానిక కార్పొరేటర్ లొడగల అప్పారావు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, చెట్టిపల్లి సన్యాసిరావు, శాఖారి శ్రీనివాస్, చెట్టిపల్లి గోపీ, సారిపల్లి శ్రీనివాస్, దొరబాబు, ఎ.రాంబాబు, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

**దసపల్లా పార్క్ అభివృద్ధికి ఆదేశం**

వార్డులో తుప్పలతో నిండిపోయిన దసపల్లా లే అవుట్ పార్క్ లో తక్షణమే జంగిల్ క్లియరెన్స్ చేయాలని గంటా ఆదేశించారు. చుట్టూ అపార్ట్మెంట్లు ఉన్న ఈ ప్రాంతంలో పార్క్ అభివ ృద్ధికి కాలనీ అసోసియేషన్ ముందుకు రావాలని కోరారు. చుట్టుపక్కల పిల్లలు, పెద్దలు వినియోగానికి వీలుగా పార్క్ లో ఆట వస్తువులు.. వాకింగ్ ట్రాక్ వంటివి ఏర్పాటు చేయాలన్నారు. జోన్ 2 పరిధిలోని మెజారిటీ పార్క్ లు ఇదే స్థితిలో ఉన్నాయని స్థానిక నాయకులు ఫిర్యాదు చేయగా.. మొత్తం పార్క్ లు, వాటి ప్రస్తుత పరిస్థితిపై నివేదిక ఇవ్వాలని అధికారులకు చెప్పారు. అలాగే పార్క్ లోపల నుంచి పారుతున్న మురుగునీరు సమస్య పరిష్కారానికి డ్రెయిన్ ప్రతిపాదించాలన్నారు




## నిండు జీవితానికి రెండే.. పోలియో చుక్కలు

జడ్పిటిసి దీసరి గంగరాజు

అనంతగిరి: జయ జయహే.

అల్లూరి జిల్లా అనంతగిరి మండలం లోని స్థానిక డాక్టర్ జాహ్నవి ఆధ్వర్యంలో పి.హెచ్.సి, బొడ్డ చెట్టు కోలని, కొత్తవలస అంగన్వాడీ సెంటర్ లలో..రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో వ్యాక్సినేషన్ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అనంతగిరి మండలం జడ్పీటీసి దీసరి గంగరాజు పాల్గొని చిన్నారులకు పల్స్ పోలియోచుక్కలను వేశారు. ఈ కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ. 0 – నుండి 5సంవత్సరాల పిల్లలకు తప్పనిసరిగా నిండు జీవితానికి రెండు పల్స్ పోలియో చుక్కలు వేయించాలని!! తల్లితండ్రులను కోరారు. ఒకప్పుడు ప్రపంచం తో పాటు, మన భారత దేశం లో కూడ పోలియో మహమ్మరి అనేక మంది చిన్నారుల ఉజ్వల భవిష్యత్ ను సర్వ నాశనం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 1శాతం కూడ పోలియో కేసులు నమోదు కాక పోవడం, పోలియో పై మన దేశం సాధించిన ఘన విజయంగా చెప్పవచ్చున్నారు. పోలియో నే కాదు అనేక మహమ్మారి వ్యాధులను సహితం ప్రజల అవగహన తో, జాగురుకతతో నిర్ములించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎగువశోభ సర్పంచ్ కొర్ర సింహాద్రి . పి వెంకట లక్ష్మి. (పి.హెచ్.ఎన్) శాంతికుమారి (స్టాఫ్ నర్సు). టి దోయ్ మొత్తి (ఎ.ఎన్.ఎమ్) , పి సరస్వతి(అంగన్వాడి టీచర్), ఆశవర్కర్స్ ఎన్ సుందరి,ఎన్ లక్ష్మి. ఎస్ సీతమ్మ. తదితరులు పాల్గొన్నారు.



## దేవాదాయ శాఖ మంత్రిని కలిసిన ఈ.ఓ. త్రినాధరావు

అన్నవరం (జయ జయహే)

పశ్చిమగోదావరి జిల్లా కవిటి గ్రామంలో ఉమాసోమేశ్వస్వామి వారి ఆలయ రాజ గోపురం శంకుస్థాపన పలు అభివ ృద్ధి కార్యక్రమములు మరియు 2027గోదోవరి పుష్కరములు సంభిందించిన సమావేశమునకు విచ్చేసిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనంరామక ృష్ణా రెడ్డిని కాకినాడ జిల్లా అన్నవరం వీరవెంకట సత్యనారాయణ స్వామి వారిదేవస్థానం. నిర్వహణాదికారిమరియు రీజనల్ జాయింట్ కమీషనర్. వేంద్ర త్రినాధరావు దేవాదాయశాఖ మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసారు.ఈ అభివ ృద్ధి కార్యక్రమం లోకాకినాడ దీప్యూటీ కమీషనర్ రమేష్ బాబు పశ్చిమగోదావరి జిల్లా దేవాదాయ శాఖ అధికారి హరి సూర్య ప్రకాష్ ఎగ్యూటివ్ ఇంజినీర్. దుర్గేష్ దీప్యూటివ్ ఇంజినీర్ శ్రీనివాస్ తదితరులు కార్యక్రమం లో పాల్గొన్నారు

# సమస్యలపై స్పందించిన మాడుగుల ప్రజలు

## పవన్ దృష్టికి మాడుగుల సమస్యలు

**మాడుగుల డిసెంబర్ 21 జయ జయహే**



మాడుగుల్లో సుదీరికాలంగా నెమరు వేసుకుంటున్న అనేక సంస్థలపై యువత, మహిళలు ప్రజలు గలమెత్తారు. ఆదివారం మాడుగుల దేవి ఆడిటోరియంలో రబ్బ మహేష్ ఆధ్వర్యంలో గ్రామ సమస్యలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సందరరేగా అనేకమంది తమ అభిప్రాయాలను వెల్లడిస్తూ సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం స్థానిక నాయకులు చిత్తశుద్ధితో క ృషి చేయాలని కోరారు. మాడుగుల మోదకొండమ్మ వారి ఆలయ రహదారిలో గల డంపింగ్ యార్డ్ ను తొలగించాలని, దానివల్ల కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని కొట్టేడ రమేష్ కోరారు. అలాగే ఘాట్ రోడ్ నుంచి మాడుగుల ఎంకోడ్ నుంచి మాడుగులకు డబల్ రోడ్డు నిర్మించాలని, కోట్లాది రూపాయలతో అభివ ృద్ధి చేసిన మాడుగుల ప్రభుత్వాసుపత్రి లో సౌకర్యాలు మరింత మెరుగుపరచాలని నేత్ర వైద్యున్ని ఎముకల డాక్టర్ని మత్తు డాక్టర్ని నియమించాలని, మాడుగుల ఆర్టీసీ కాంప్లెక్స్ కు వెళ్లే రహదారిని 4 అడుగుల విస్తరించాలని, కలగా మిగిలిన ఆర్టీసీ డిపో ఏర్పాటుకు ప్రభుత్వ పరమైన చర్యలు తీసుకోవాలని, పలుచోట్ల కాలువలు రోడ్లు నిర్మించాలని, నిరుద్యోగుల సౌకర్యార్థం ఉపాధి కల్పనా సౌకర్యాలు కల్పించాలని, పరిశ్రమలు ఏర్పాటు చేయాలని పలువురు కోరేరు. అలాగే మహిళల అభ్యున్నతికి వారి ఉపాధి అవకాశాలు మీరు వచ్చేందుకు తగు చర్యలు చేపట్టాలని కోరారు. ముఖ్యంగా విశాఖ ఏజెన్సీ నుంచి విశాఖకు రాకపోకలు సాగించే అన్ని రకాల బస్సులు మోడల్ మీదుగా వెళ్లే విధంగా చర్యలు చేపట్టాలని, రైతుల సౌకర్యార్థం తారకరామా జలాశయం కాలువను మాడుగుల మీదుగా ఏర్పాటు చేయాలని, గ్రామపంచాయతీలో పారిశుధ్య మెరుగుపరచాలని కాలువలు పూడిక తీయాలని, ఉన్నత సాంకేతిక విద్య అవకాశాలు ఈ ప్రాంత విద్యార్థుల సౌకర్యార్థం కల్పించాలని కోరారు. ఈ సమస్యలను ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ద ృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని సభా నిర్వాహకుడు మహేష్ తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక ప్రతినిధులు భీమరిశెట్టి పైడే నాయుడు, వడ్డాది వరలక్ష్మి, మండల సతీష్, పుట్ట బలరాం, సాధన శ్రీను, గౌరీపట్నం మహేష్, లకిడిపు రాజు, జే శంకర్, మండల వాసు, పి వెంకటేష్, పలువురు మహిళలు తమ అభిప్రాయాలను వెల్లడించారు. అలాగే పలువురు ప్రముఖులు కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.



## ఘనంగా వైయస్ జగన్ జన్మదిన వేడుకలు

**మాడుగుల డిసెంబరు 21 జయ జయహే**

మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 53వ జన్మదిన వేడుకలు ఆదివారం మాడుగుల నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా మాడుగులలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ముఖ్యఅతిథిగా హాజరై దివంగత రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందరరేగా మాడుగుల సెయింట్ ఆన్స్ వ ృద్ధాశ్రమంలోనూ ఆసుపత్రులను వ ృద్ధులకు రోగులకు పళ ్ళ రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందరరేగా ముత్యాల నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర అభివ ృద్ధికి గడిచిన ఐదేళ్ల కాలంలో ముఖ్యమంత్రిగా జగన్ చేసిన అభివ ృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ రానున్న రోజుల్లో మరల తమ ప్రభుత్వం ఏర్పాటు కాగలదని ఆ దిశగా ప్రజలు తమకు ఆశీర్వచనం అందిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ టీవి రాజారాం, మాజీ ఎంపీపీ వీ రామధర్మజ, జడ్పిటిసి కె రమణమ్మ , మండల ఉపాధ్యక్షులు పి విజయలక్ష్మి, కే శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి పలువురు నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## నిండు జీవితానికి రెండు చుక్కలు

### మాడుగుల మండలంలో విజయవంతమైన పల్స్ పోలియో

**మాడుగుల డిసెంబరు 21 జయ జయహే**

జాతీయ పల్స్ పోలియో వేడుకలు మాడుగుల మండలంలో ఆదివారం విజయవంతమైంది. మండలంలో గల కేజే పురం కింతలి పీహెచ్సీల పరిధిలో ఈ కార్యక్రమాన్ని గ్రామ గ్రామాల్లో నిర్వహించారు. మాడుగుల మండలం జేడీపేటలో ఎంపీపీ రాజారాం పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. మాడుగుల లో జనసేన నాయకుడు రొబ్బా మహేష్ చిన్నపిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఏం కోడూరులో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పడాల కొండలరావు పోలియో చుక్కలు వేశారు. కేజీ పురం పిహెచ్సి పరిధిలో మొత్తం 26 కేంద్రాల్లో 200 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ పరిధిలో మూడు రూట్లు ఒక మొబైల్ టీం ట్రాన్సిస్ట కేంద్రం ఏర్పాటు చేశారు వైద్యాధికారి డాక్టర్ ప్రసాద్ పాత్రుడు సిహెచ్ఓ సుజాత తదితరులు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.



## పేద పిల్లలు మధ్య జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**విశాఖపట్నం (జయ జయహే)**

విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గం ఐ టీ వింగ్ ఆధ్వర్యంలో మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి పేద పిల్లలకు భోజనం మరియు ఫలాలు అందించడం జరిగింది... ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం ఐటీ వింగ్ అధ్యక్షులు గరాపే అనిల్ శర్మ ,జిల్లా ఐటీ వింగ్ జనరల్ సెక్రెటరీ ఖాదర్, లావణ్య రెడ్డి , సెక్రటరీ జయ, శ్యామ్ వార్డు ఐటీ వింగ్ అధ్యక్షులు శ్రీకాంత్, ధర్మావతి, వెంకటేష్, భాష ,పితాని శివ, వార్డు జనరల్ సెక్రటరీలు కుసుమ రెడ్డి, భాస్కర్, రామ్ కుమార్, పవన్ పాల్గొన్నారు...



## దివ్య జ్యోతి భవనంలో ప్రపంచ ధ్యాన దినోత్సవం

**అగనంపూడి (జయ జయహే)**

దివ్య జ్యోతి భవనములో ప్రపంచ ధ్యాన దినోత్సవం సందరరేగా ముఖ్య అతిథి మురళి నగర్ ఇంచార్జ్ పీకే విద్య మాట్లాడుతూ ధ్యానం అన్ని సమస్యలకు సమగ్ర ఆరోగ్య పరిష్కారానికి మూలము అని అన్నారు ఈ వర్తమాన సమయంలో దినచర్య గా అందరూ ఆచరించాలని కోరారు దానికి సంబంధించిన శిక్షణ ఇవ్వడం జరిగినది. ఏడీసీ చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ నేటి సమాజంలో విద్య వైద్య వ్యాపారం ఉద్యోగరీత్యా తీవ్రమైన ఒత్తిడితో ప్రజా జీవనాన్ని గడుపుతున్నారని. యోగ, ధ్యానం అమలపరచడంలో ప్రపంచానికే ఆదర్శంగా మన భారతదేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అదుతేమైన క ృషి చేస్తున్నారని అన్నారు. దివ్యజ్యోతి భవనం ఇంచార్జ్ బి కే రామకోటి సభ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శాంతి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ బోండా అప్పారావు గాజువాక నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు గొల్లవిల్లి కనక భవాని విశాఖ జిల్లా లైన్స్ క్లబ్ చైర్ పర్సన్ కడిమి హనుమంతరావు స్వఛరేద సంస్థ ప్రతినిధులు కేజే నాయుడు కె వరప్రసాద్ రాము అక్కయ్యలు అమ్మాయిలు పాల్గొన్నారు.



## సత్యదేవుని దర్శించిన రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు

**అన్నవరం (జయ జయహే)**

కాకినాడ లో మాజీ ప్రధాని అటల్ బిహారి వాజపేయి. విగ్రహవిష్కరణ కార్యక్రమం లో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పి వి ఎస్ మాధవ్ అన్నవరంవిచ్చేసి ప్రముఖపుణ్య క్షేత్రమైనఅన్నవరం సత్య దేవుని ఆదివారం .దర్శించి. ప్రత్యేకపూజలు ఆచిరించారు. ఆలయ అర్చుకులు దత్త్రాయశర్మ పూర్ణకుంభ పలకగా దర్శనం అనంతరం అనివేటి మండపము లో వేదపండితులు వేద అశ్వేర్వచనము గావించిఆలయఅధికారులు స్వామి వారి శేష వస్త్రం ప్రసాదం అందచేశారు అన్నవరం వచ్చిన ఆయన వెంట బీజేపీ ప్రధాన కార్యదర్శి రమేష్ నాయుడు. లక్ష్మిప్రస్సన్న. ఎస్సి మోర్చా కే. సురేష్. యువ మోర్చా సునీల్రెడ్డి. సింగల్ దేవి సత్తిరాజు. సూర్యనారాయణరాజు అన్నవరం బీజేపీ నాయకుడు కామర్సుచిరంజీవీ తదితరులు ఉన్నారు



## ఐదు ఏళ్ల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలి

**అనంతగిరి:జయ జయహే.**


అనంతగిరి మండలం కివర్ల పంచాయితీ, పూతికపుటు, జగడల మామిడి, గ్రామాలలో ఆదివారం 5 ఏళ్ల లోపు పిల్లలందరినీ పోలియో చుక్కలు వేయించారు. నిండు జీవితానికి రెండు చుక్కలు చాలు పూతికాపుట్టు. జగడాల మామిడి. రూట్ జి హెచ్ డబ్ల్యు మాదెల లక్ష్మి మాట్లాడుతూ. ముఖ్యంగా మారుమూల ప్రాంతాలలో ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వెయ్యాలన్నారు. పోలియో చుక్కలు వేసుకోవడం వల్ల ప్రాణాంతక వ్యాధులను దుష్ప్రభావాలు ఉండావని స్పష్టం చేశారు. అందువలన తప్పనిసరిగా వేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జగడల మామిడి సిహెచ్ డబ్ల్యు శ్రీధర్ గంగమ్మ. అంగన్వాడీ కార్యకర్త పాండవుల సోములమ్మ. తదితరులు పాల్గొన్నారు



## ఆదివాసీలకు రగ్గులు పంపిణీ

**అరకులోయ:జయ జయహే.**

చలితో బాధపడుతున్న ఆదివాసీలకు సీతమ్మధారకు చెందిన అల్లూరి వాకర్స్ అసోసియేషన్ సహాయంతో ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రగ్గులు పంపిణీ చేసింది. 500 రగ్గులను అనంతగిరి, అరకు మండలాల్లో గిరిజనులకు అందజేశారు. అరకువేలి మండలంలోని చినలబుడు పంచాయతీ తురాయిగూడ, కరాయిగూడలో రగ్గులు పంపిణీ చేసినట్లు అల్లూరి వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధి ప్రభాకర రావు తెలిపారు. చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ఆదివాసీలకు రగ్గులు అందజేసిన వాకర్స్ అసోసియేషన్ ను ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి బాలదేవ్ అభినందించారు. అల్లూరి వాకర్స్ అసోసియేషన్ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో అల్లూరి వాకర్స్ అసోసియేషన్ సభ్యులు కాంతారావు ,మాజీ సర్పంచ్ పితంబర్, ఆదివాసీ గిరిజన సంఘం మండల ఉపాధ్యక్షులు జగన్నాధం, రామారావు ముకుందు, కొండలరావు, మొద్దు, సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.



## చెంచురత్నం, యాదగిరిలను ఘనంగా సన్మానించిన మిత్రబృందం

**శ్రీకాళహస్తి,జయ జయహే.**

శ్రీకాళహస్తి ఏపీ ఎన్జీజివో అధ్యక్షుడిగా ఆంధ్రప్రదేశ్ చల్లా చెంచురత్నం యాదవ్, శ్రీకాళహస్తి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా నియమితులైన మందల.యాదగిరి ల లు శుభ సందరరేగా వారి ఇరువురిని మిత్రబ ృందం శ్రీకాళహస్తి భాస్కరపేటలో ఉన్న శ్రీచాముండేశ్వరి కళ్యాణ సదన్ నందు వారి స్నేహితులైనటువంటి సజ్జా చంద్రమౌళి మరియు మిత్రబ ృందం బాలాజీ,పి.జగదీష్ ఈకపిల్ తదితరులు ఘనంగా సత్కరించడం జరిగినది. ఈ సందరరేగా ఆ స్నేహితులు మాట్లాడుతూ మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రమౌళి,బాలాజీ, జగదీష్,కపిల్ తదితరులు పాల్గొన్నారు.



## చోడవరంలో 4200 మంది చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు

**చోడవరం డిసెంబరు 21**

పల్స్ పోలియో కార్యక్రమం ఆదివారం చోడవరం మండలం గవరవరం పీహెచ్సీ పరిధిలో 55 గల 55 కేంద్రాల్లో ఐదు రూట్లు ఒక మొబైల్ టీం ద్వారా నిర్వహించారు. మొత్తం పిల్లల లక్ష్యము 4647 మంది కాగా ఆదివారం 4251 మందికి పోలియో చుక్కలు వేయడం జరిగినది.ఈ కార్యక్రమంలోని గవరవరం బ్రిక్స్ దగ్గర ఎంపీపీ కాసులమ్మ, మెడికల్ ఆఫీసర్ వ్యాక్సిన్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోని డాక్టర్ ప్రతీప్ డాక్టర్ సత్యదీప్ క డాక్టరు భారతీ ,డాక్టర్ సుమితా మేఘన నాలుగు రూట్లలో వెళ్లి పోలియో చుక్కలు పిల్లలకు వేయించడం జరిగినది . వీరితోపాటు సిహెచ్ఓ శ్యామల ఎంపీహెచ్వో రవికుమార్ సూపర్వైజర్స్ పద్మ త్రిమూర్తులు రత్నం వరలక్ష్మి కలిసి ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. మిగిలిన పిల్లలకు సోమవారం ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమము రెండు రోజులపాటు ఉంటుంది శత శాతం పోలియో వ్యాక్సిన్ వేయడానికి ప్రయత్నం జరుగుతుంది

# ఘనంగా మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు







## చీరలు పంపిణీ చేసిన వాసుపల్లి గణేష్ కుమార్

**విశాఖపట్నం జయ జయహే**

జనహృదయనేత జగన్మోహన్ రెడ్డి మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. విశాఖ దక్షణ నియోజవర్గం పరిధిలో జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా దక్షణ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా కేక్ కటింగ్ చేసి 38వ వార్డు అధ్యక్షుడు గురజాపు రవి, చాపల నూకరాజు, అర్జున్ ప్రసాద్ సంయుక్త ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేశారు. ఈ సందరరేగా వాసుపల్లి మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ప్రజల నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఇంత ఘనంగా జరుపుకోవడం చాలా గర్వకారణమని తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన సాగించిన నాయకుడిగా జగనన్న రాష్ట్ర ప్రజల హృదయాల్లో నిలిచారని కొనియాడారు. అమ్మ ఒడి, రైతు భరోసా, ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలతో పేదల జీవితాల్లో మార్పు తీసుకువచ్చారని, విద్య, వైద్యం రంగాల్లో విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చారని పేర్కొన్నారు. వృద్ధులు, వికలాంగులకు నేరుగా ఇంటికే వెళ్లి పెన్షన్ అందించే విధానం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. తండ్రి వైయస్ రాజశేఖర రెడ్డి ఆశయాలను కొనసాగిస్తూ, ప్రజలతో మమేకమై ప్రజల మధ్యలోనే పరిపాలన చేసిన నాయకుడు జగనన్న అని, భవిష్యత్తులో కూడా ప్రజల పక్షాన నిలిచే నాయకుడిగా ఆయనకు ప్రజల మద్దతు ఎప్పటికీ ఉంటుందని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపిన నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డిని తెలిపారు. విద్య, వైద్యం, వ్యవసాయం వంటి కీలక రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించారని అన్నారు. ప్రభుత్వ పథకాలు మధ్యవర్తులు లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి చేరే విధంగా పారదర్శక పాలన అందించారని, ప్రజలతో మమేకమై ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటూ పాలన సాగించిన నాయకుడిగా జగనన్న ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు.

అలాగే గ్రామ సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటింటికీ పాలన అందించి, వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు గౌరవప్రదమైన జీవనం కల్పించారని నాయకులు గుర్తుచేశారు. భవిష్యత్తులో కూడా ప్రజల పక్షాన నిలిచే నాయకుడిగా జగనన్నకు ప్రజల మద్దతు ఎప్పటికీ ఉంటుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోవార్డు అధ్యక్షుడు గురాజాపు రవి. యువత అధ్యక్షుడు చేపల నూకరాజు అర్జున్ ప్రసాద్ సంకాబత్తుల సన్యాసిరావు. పెదగడ బాబ్జీ. పటోజు ప్రసాద్. కోసూరు సురేష్. కోసూరు కిరణ్. లండ నూకరాజు చేపల సతీష్ అన్మోల్ చోడిపిల్లి నూకరాజు రమాదేవి అమర దేవి వాసుపల్లి రాజు పట్నాల సతీష్ సందీప్ .వల్లి శ్రీను సరిపిల్లి రాజు పెదబాబు, జుత్తాడ చంద్రరావు, పిల్లా అప్పారావు, చిన్నిక్రష్ణ,పాటోజు నాని, సందీప్, భాస్కర్, రమేష్, నీలకంఠం, సురేష్, దక్షిణ నియోజకవర్గ సీనియర్ నాయకులు అనుబంధ సంఘాల అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అమెరికన్ ఓల్డ్‌ఏజ్ హోమ్‌లో జగనన్న జన్మదిన వేడుకలు

### పేద వృద్ధులకు అన్నదానం

**విశాఖపట్నం (జయ జయహే)**

మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్బంగా జీవీఎంసీ కో ఆప్షన్ మెంబర్ మహమ్మద్ షరీఫ్ ఆధ్వర్యంలోఅమెరికాన్ ఓల్డ్ ఏజ్ హోమ్ లో కేక్ కటింగ్ చేసి అనంతరం వృద్దులకు అన్నదానం చేసిన బల్లవరపు జాన్ వెస్లీ మరియు మహమ్మద్ షరీఫ్ ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ విభాగం అధ్యక్షుడు బొల్లవరపు జాన్ వెస్లీ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి గ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో పేదలకు ఆయన చేసిన సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో 29 వార్డు అధ్యక్షుడు పీతల వాసు. రాష్ట్ర యువజన కార్యదర్శి కనకాల ఈశ్వర్, సౌత్ బీసీ సెల్ ప్రెసిడెంట్ బోండాడ వెంకట్రావు, జిల్లా మహిళా విభాగం జెనరల్ సెక్రటరీ నీలాపూ లక్ష్మీ,జిల్లా యువజన విభాగం జెనరల్ సెక్రటరీ గుమ్మడి చంద్రమౌళి, మరియు జిల్లా యూత్ జెనరల్ సెక్రటరీ తమ్మినేని శ్రీనివాస్, 29వ వార్డు సోషల్ మీడియా ప్రెసిడెంట్ పడాల సూర్య కుమార్ పాల్గొన్నారు. కార్యకర్తలు అభిమానులు మధ్య జననేతకు శుభాకాంక్షలు తెలిపారు.



## భవిష్యత్తుకు రెండు చుక్కలు

**అన్నవరం జయ జయహే**

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం లో పలు గ్రామలలో రాష్ట్రా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం లో స్ధానిక.శాసన సభ్యురాలువరుపుల సత్య ప్రభ రాజా పల్స్ పోలియో కార్యక్రమంలో స్వయుంగాపాల్గొని. పలువురుచిన్నారులుకు పోలియో చుక్కలు వేశారు. అనంతరం సత్య ప్రభరాజా మాట్లడుతూ. పోలియో చుక్కలు వేయడం ద్వారా చిన్నారుల కు ఆరోగ్యకరమైన భవిష్యత్తు ఇవ్వడం జరుగుతుందని. పోలియో వ్యాధిని నిర్మూలించడానికి ప్రభుత్వంతోపాటు తల్లిదండ్రులు ప్రజలు పోలియో నిర్మూలించడానికి భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు అదేవిధంగా శంఖవరం మండలంలో అన్నవరం గ్రామంలో పలుచోట్ల పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు పల్స్ పోలియో కార్యక్రమంలో స్ధానిక కూటమి నాయకులు మాజీ వైస్ ఎంపీపీ బొమ్మిడి సత్తిబాబు బొడ్డు వీరబాబు తదితరులు పాల్గొన్నారు





## పల్స్ పోలియో కార్యక్రమంలో పిఎసిఎస్ బ్యాంక్ చైర్మన్

### భాస్కర్ ముదిరాజ్

**తొట్టంబేడు,జయజయహే.**

మండలంలోని తొట్టంబేడు గ్రామంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి సూచనల మేరకు ఐదు సంవత్సరాల లోపు చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతుందని అన్నారు. ఈ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. పిఎసిఎస్ బ్యాంక్ చైర్మన్ భాస్కర్ ముదిరాజ్, సుబ్రమణ్యం అలియాస్ మణి, టిడిపి యువత చందు చిన్నపిల్లలకు రెండు చుక్కలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

### మహిళలకు చీరలను పంపిణీ

**విశాఖపట్నం జయ జయహే**

ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందరరేగా 39వ వార్డు అధ్యక్షులు ఎండీ ముజీబ్ ఖాన్ ఆధ్వర్యంలో 39వ వార్డు లక్ష్మి టాకీస్ జంక్షన్ వద్ద వేడుకలు నిర్వహించారు. ఈ సందరరేగా నాయకులు మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి ఆయన అందించిన సేవలు, పేదల పట్ల చూపిన ఆదరణ, సంక్షేమ పథకాల అమలులో చూపిన నిబద్ధతను ప్రశంసించారు. జగన్‌మోహన్ రెడ్డి ఎప్పటికీ ప్రజల హృదయాల్లో నిలిచే నాయకుడని పేర్కొన్నారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మైనార్టీ అధ్యక్షులు బాబ్జీ. సీనియర్ నాయకులు టి క్రృష్ణ ఆర్ సత్య దూడ తాతరావు కమల్ రమణ, రవి ప్రసాద్ అప్పారావు అప్పలరాజు చేపల అప్పలరాజు కాసుబాబు సలీం వెంకటి ,మామ, సిలార్ మాధురి ఆదిలక్ష్మి భారతి నూ కరత్నం ఈశ్వరి బుజ్జి కాంతగిరి పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారుల



## 44 వార్డ్‌లో ఘనంగా మాజీ సీఎం జన్మదిన వేడుకలు

**విశాఖపట్నం (జయ జయహే)**

మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్బంగా బొడ్డేటి గంగా మహేష్ ఆధ్వర్యంలో 44 వ వార్డులో ఓల్డ్ ఏజ్ హోంలో ఏర్పాటు చేసారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి రాజ్యసభలు గొల్ల బాబురావు కేక్ కట్ చేసి వృద్దులకు పండ్లు , మరియు అన్న వితరణ చేసారు అనంతరం వృద్దులకు రగ్గులు పంచిపెట్టారు ఈ కార్యక్రమం లో రైల్వే న్యూ కాలనీ రిటైర్డ్ మున్సిపల్ హై స్కూల్. అన్నమ్మ టీచరు మరియు మాజీ జిల్లా అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్. జీవి రవి రాజు ,55 వార్డ్ కార్పొరేటర్ కేవీఎన్ శశికళ పాల్గొన్నారు

## ఆలిండియా యూనియన్ బ్యాంక్ పెన్షనర్స్ అసోసియేషన్ సమావేశం

**గుంటూరు,డిసెంబర్ 21 (జయ జయహే)**

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఉన్న సదుపాయాలను యూనియన్ బ్యాంక్ పెన్షనర్లకు కూడా కల్పించే విధంగా యూనియన్ పనిచేస్తుందని ఆల్ ఇండియా యూనియన్ బ్యాంక్ పెన్షనర్స్ అసోసియేషన్ చైర్మన్ యం యం భాస్కరరావు అన్నారు. గుంటూరులోని విజయం కన్వెన్షన్ హాల్లో ఆదివారం ఆల్ ఇండియా యూనియన్ బ్యాంక్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 3 సంవత్సరాలకు ఒకసారి జరిగే ఐదు రాష్ట్రాల పెన్షనర్ల 6 వ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందరరేగా వివిధ రాష్ట్రాల్లో ఉన్న ఆల్ ఇండియా యూనియన్ బ్యాంక్ పెన్షన్ దారులు వందల సంఖ్యలో ఈసమావేశానికి రావడం ఎంతో ఆనందంగా ఉందని రిసెప్షన్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె ఎల్ రాజు అన్నారు. ఈసమావేశంలో ఆల్ ఇండియా యూనియన్ బ్యాంక్ పెన్షనర్స్ అసోసియేషన్ నూతన పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఏవి రమణ (హైదరాబాద్ ),జనరల్ సెక్రటరీగా ఎ.క్రృష్ణారెడ్డి, కోశాధికారిగా మోహన్ కుమార్ లను ఎన్నుకున్నారు. ఈ సందరరేగా పలు సాంస్కృతిక ప్రదర్శనలను నిర్వహించారు. 2026 వ సంవత్సర డైరీలు, క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఆల్ ఇండియా యూనియన్ బ్యాంక్ చైర్మన్ ప్రమోద్ కుమార్ రెడ్డి, జనరల్ హెడ్ శ్రీనివాసరావు (విజయనగరం), భాస్కర్ రావు,మిస్సప్ప (విశాఖపట్నం)జవహర్,శర్మ (తిరుపతి), జితేంద్ర కుమార్ (విజయనగరం) తదితరులు పాల్గొన్నారు. బెంగళూరు, మహారాష్ట్ర,ఆంధ్రప్రదేశ్, తెలంగాణ,చెన్నై,కర్ణాటక రాష్ట్రాల నుండి 400 మందికి పైగా ఆలిండియా యూనియన్ బ్యాంక్ పెన్షనర్స్ పాల్గొన్నారు.





# వైభవంగా సోగ్గాడు స్వర్ణోత్సవ వేడుకలు

## పాల్గొన్న శోభన్ బాబు మనవడు డా సురక్షిత్, నిర్మాత సురేష్ బాబు, జయసుధ, జయచిత్ర





**భీమవరం బీ (జయ జయహే)**

శోభన్ బాబు హీరోగా నటించిన సోగ్గాడు సినిమా యాభై ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ చిత్ర నిర్మాణ సంస్థ సురేష్ ప్రొడక్షన్స్ డి సురేష్ బాబు, అఖిల భారత శోభన్ బాబు సేవా సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్ లో ఘనంగా స్వర్ణోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ నటుడు శోభన్ బాబు మనవడు డా సురక్షిత్, నిర్మాత సురేష్ బాబు, పి సుశీల, అట్లూరి పూర్ణ చంద్రరావు, జయసుధ,జయచిత్ర, రాధిక, ప్రభ, సుమలత, రచయిత, మాజీ రాజ్యసభ సభ్యుడు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, రమేశ్ బాబు, దర్శక, నిర్మాతలు రేలంగి నరసింహారావు, కేఎస్ రామారావు, కేవీ సత్యనారాయణ, అశోక్ కుమార్, రాజు, రామ సత్యనారాయణ, నటుడు రఘుబాబు, అఖిల భారత శోభన్ బాబు సేవా సమితి గౌరవ అధ్యక్షుడు నరసింహారావు, చైర్మన్ సుధాకర్, కన్వీనర్ పూడి శ్రీనివాస్, భట్టిప్రోలు శ్రీనివాసరావు, సాయి కామరాజు, బాలసుబ్రహ్మణ్యం, వీరప్రసాద్, విజయ్,కుర్రా రాంబాబు, బొండా రాంబాబు,ఆంధ్రా తెలంగాణ శోభన్ బాబు ఫ్యాన్స్ అభిమానులు పాల్గొన్నారు.



## కొప్పుల వెలమ ఆత్మీయ సమావేశానికి పీవీజీ

**పార్వతీపురం.(జయ జయహ**

పార్వతీపురం లో కొప్పుల వెలమ కుటంబసభ్యులు. ఆత్మీయ. సమావేశమునకు. హాజరైన. చైర్మన్. పీవీజీ కుమార్. మరియు. సంఘ. పెద్దలు



## కార్పొరేటర్ అనిల్ ఆధ్వర్యంలో వైయస్ జగన్ జన్మదిన వేడుకలు

**విశాఖపట్నం జయ జయహే**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గ పరిధి 14వ వార్డులో వార్డు కార్పొరేటర్ శ అనిల్ కుమార్ రాజు ఆధ్వర్యంలో పాప హెూం లో పిల్లలకు అల్పాహారం కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విశాఖ జిల్లా అధ్యక్షులు ,ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్త కె.కె రాజు పాల్గొని కేక్ కట్ చేసి పిల్లలకు, అల్పాహారం అందించారు.. ఈ కార్యక్రమంలో 14వ వార్డు అధ్యక్షుడు బళ్ల శ్రీను, జోనల్ అధ్యక్షులు, అంబటి శైలేష్, ఎం.సునీల్ నీలిరవి,కె వర్మ,సోషల్ మీడియా సూర్య తదితరులు పాల్గొన్నారు





## జ్యోతిష ప్రకాశక, జ్యోతిష విద్వాన్ బిరుదులతో ఘన సన్మానం

**ధవళేశ్వరం, (జయ జయహే)**

ఈరోజు రితిక ఫౌండేషన్ హైదరాబాద్ వారు ద్వారకాతిరుమల వేదికగా తెలుగుదేశం పార్టీ నాయకులు గంటా రామకృష్ణ మురళి మరియు విశిష్ట అతిధుల చేతుల మీదుగా బ్రహ్మశ్రీ వేలివేంటి వెంకట సత్యనారాయణ వరప్రసాద్ ను జ్యోతిష ప్రకాశక బిరుదుతో మరియు రాజమహేంద్రవరం వాస్తవ్యులు వాసం శెట్టి సుగుణాకర రావు ను జ్యోతిష విద్వాన్ బిరుదుతో పలువురు ప్రముఖుల ఆధ్వర్యం లో ఘనంగా సత్కరించారు.వీరిని ధవళేశ్వరం గాయత్రీ బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం పెద్దలు మరియు సభ్యులు అభినందించారు





## స్కాట్స్ అండ్ గైడ్స్ విద్యార్థుల ట్రెక్కింగ్ క్యాంప్

**విశాఖపట్నం (జయ జయహే)**

భారత్ స్కాట్స్ అండ్ గైడ్స్ విశాఖపట్నం జిల్లా ఆధ్వర్యంలో స్కాట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు మాధవదర నుండి సింహాచలం వరకు కాలి నడకన ట్రెక్కింగ్ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి దాసరి వేణు గోపాల్ పాల్గొని జండా ఊపి ట్రెక్కింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కాట్స్ అండ్ గైడ్స్ కార్యక్రమలలో ట్రెక్కింగ్ ఒక భాగమని, ట్రెక్కింగ్ లో పాల్గొనడం వల్ల విద్యార్థులలో చురుకు ధనం పెరుగుతుందని తెలిపారు. జిల్లా ఆర్గనైజింగ్ కమిషనర్ మారుతి హరీష్ కుమార్ మాట్లాడుతూ స్కాట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు ట్రెక్కింగ్ నిర్వహించడం వల్ల మానసిక ఉల్లాసం పెరుగుతుంది, ప్రకృతి పట్ల అవగాహన కలుగుతుంది అని తెలియజేశారు. ఈ జిల్లా ట్రైనింగ్ కౌన్సిలర్ గుండి జానకీ రాము, స్కాట్స్ మాస్టర్ గుండి యశోద కుమార్, తట్టుతర జోవిన్ పిళ్ళై, మల్లిపూడి చందు, ఆర్. సునీత, పలు పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు.



## పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే బడేటి చంటి

**ఏలూరు.జయ జయహే**

ఏలూరు పట్టణం లోని సుబ్బమ్మ దేవి స్కూల్లో ఆదివారం ఏర్పాటుచేసిన పల్స్ పోలియో కార్యక్రమం లో పాల్గొని చిన్నారులకు ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి)పోలియో డ్రాప్స్ వేసి కార్యక్రమానికి ప్రారంభించారు. ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఏఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, ఏలూరు నగర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి , తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎన్టీఆర్ వైద్యసేవ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ రాజీవ్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జగన్ పుట్టినరోజు వేడుకలు

**అన్నవరం (జయ జయహే)**

ప్రత్తిపాడు నియోజకవర్గం. అన్నవరం గ్రామంలో ఆదివారం ఉదయం రాజరాజేశ్వరి రిసీడెన్సీ నందు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వైసిపి పార్టీ. ప్రత్తిపాడు నియోజకవర్గం ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు కేక్ కట్ చేసి పలువురు పేదలకు దుప్పట్లపంపిణీ చేశారు. అనంతరం. గిరిబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో సంక్షేమ పథకాలు కారణంగా జగన్ అధికారంలో లేకపోయినా ఎక్కడ ఏ కార్యక్రమం చేపట్టిన జనం భారీ గా రావడానికి నిదర్శనం అని అన్నారు ఆదివారం నాడు అన్నవరంలో మాజీ ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలలో అన్నవరం వైసీపీ నాయకులు కొండపల్లి అప్పారావు తాటిపాక కృష్ణ బలువు మల్లేశ్వరరావు యాళ్ల భాస్కరరావు పెద్దింటి లక్ష్మణరావు బాబ్జి తదితరులు పాల్గొన్నారు

# పోలియో వ్యాధి బారిన పడకుండా చిన్నారులను కాపాడుకోవాలి

**కలెక్టర్ వెట్రి సెల్వి**

**ఏలూరు, జయ జయహే**

తమ చిన్నారులు పోలియో వ్యాధి బారిన పడకుండా వాక్సిన్ వేయించాల్సిన బాధ్యత ప్రతీ తల్లితండ్రులపై ఉందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా స్థానిక జేవియర్ నగర్ లోని ఫిరంగులదిబ్బ లో ఆదివారం ఏర్పాటుచేసిన పల్స్ పోలియో కేంద్రంలో చిన్నారులకు కలెక్టర్ పోలియో వాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ మన రాష్ట్రంలో ఎక్కడా పోలియో కేసులు నమోదు కానప్పటికీ పక్క రాష్ట్రాలలో పోలియో కేసులు నమోదుకావడంతో మన రాష్ట్రంలో కూడా పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. ఈనెల 21వ తేదీ నుండి 23 వ తేదీ వరకు ఏలూరు జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, 5 సంవత్సరాల లోపు



వయసు కలిగిన ప్రతీ చిన్నారికి పోలియో వాక్సిన్ వేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో 5 సంవత్సరాలలోపు 2 లక్షల 4 మంది చిన్నారులు ఉన్నారని, వీరిలో గ్రామీణ ప్రాంతంలో లక్షా 49 వేల 470 మంది, పట్టణ ప్రాంతాలలో 29 వేల 827 మంది, గిరిజన ప్రాంతాలలో 20 వేల 707 మంది చిన్నారులు ఉన్నారన్నారు. వీరందరికీ వాక్సిన్ అందించేందుకు 1707 వ్యాక్సినేషన్ కేంద్రాలు , 72 మొబైల్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రయాణంలో ఉన్న వారి సౌకర్యార్థం బస్సు స్టాండ్, రైల్వే స్టేషన్లలో కూడా పల్స్ పోలియో కేంద్రాలు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. 21 వ తేదీన పల్స్ పోలియో కేంద్రాలలో పోలియో వాక్సిన్ వేయడం జరుగుతుందని, 22, 23 వ తేదీలలో ఇంటింటికీ వెళ్లి పోలియో వాక్సిన్ తీసుకోని చిన్నారులను గుర్తించి, వారికి వారి ఇంటివద్దే వాక్సిన్ అందించేలా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రతీ తల్లితండ్రులు తమ పిల్లలకు పోలియో వాక్సిన్ వేయించి, పోలియో బారిన పడకుండా కాపాడుకోవాలని కలెక్టర్ వెట్రిసెల్వి విజ్ఞప్తి చేశారు. జిల్లా డిఎంహెచ్ఓ డా. అమృతం, డెమో శ్రీనివాసరావు, పట్టణ ఆరోగ్యం కేంద్రం వైద్యాధికారి డా. ప్రగతి, వైద్య శాఖ సిబ్బంది మేకా శ్రీనివాసరావు, ప్రభృతులు పాల్గొన్నారు.

# 27 వార్డ్‌లో మాజీ సీఎం జన్మదిన వేడుకలు

**ముఖ్య అతిధిగా బొల్లవరపు జాన్ వెస్లీ**

**విశాఖపట్నం (జయ జయహే)**

విశాఖ 27 వ వార్డు అధ్యక్షుడు నీలాపు సర్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా వైయస్సార్సీపి క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు బొల్లవరపు జాన్ వెస్లీ హాజరవడం జరిగింది. ముందుగా అందరి సమక్షంలో పుట్టినరోజు కేక్ కట్ చేయడం జరిగింది. అనంతరం జాన్ వెస్లీ మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రజలందరికీ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. మన ప్రియతమ నాయకుడు



జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ఆయన చేసిన సంక్షేమ కార్యక్రమాలు సోదాహరణంగా వివరించారు. జగన్మోహన్ రెడ్డి మానవతా విలువలు కలిగిన నాయకుడని అందువలనే ప్రజల హృదయాలలో ఆయన స్థానం పదిలంగా ఉందని తెలియజేశారు. వార్డు అధ్యక్షుడు నీలాపు సర్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ని చూచి నేను రాజకీయాలలోకి రావడం జరిగిందని, అందువలననే ఆయనను సూర్తిగా తీసుకొని ఆయన మార్గంలోనే ప్రజలకు సేవ చేస్తున్నానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హెూదాలలో రాష్ట్ర స్థాయి నుంచి వార్డు స్థాయి వరకు ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ పాల్గొనడం జరిగింది.



# ఉల్లిపాయతో నిల్వ పచ్చడి

## తినడం మొదలు పెడితే మాట్లాడరు

నిల్వ పచ్చళ్లలో ఎక్కువగా అందరూ ఉపయోగించేది మామిడికాయ పచ్చడి. ఈ మధ్య కాలంలో ఎక్కువగా నాన్ వెజ్ పచ్చళ్లు కూడా బాగా ఫేమస్ అయ్యాయి. ఇప్పుడు అన్ని రకాల కూరగాయలతో కూడా నిల్వ పచ్చళ్లు పెడుతున్నారు. వీటిల్లో ఉల్లిపాయ కూడా ఒకటి. ఈ ఉల్లిపాయ నిల్వ పచ్చడి రుచి చూశారంటే వదిలి పెట్టరు. చాలా రుచిగా ఉంటుంది. స్పైసీగా రుచిగా ఉంటుంది. చేయడానికి కూడా పెద్దగా సమయం పట్టదు. చాలా సింపుల్‌గా, త్వరగా చేసేయవచ్చు. మరి ఈ ఉల్లిపాయ నిల్వ పచ్చడి చేయడానికి కావాల్సిన పదార్థాలు ఏంటి? ఎలా తయారు చేస్తారో ఇప్పుడు చూద్దాం.

**ఉల్లిపాయ నిల్వ పచ్చడికి కావాల్సిన**

**పదార్థాలు:**
ఉల్లిపాయలు, ఆయిల్, ఉప్పు, ఎండు మిర్చి, చింత పండు, బెల్లం, తాళింపు దినుసులు, ఇంగువ, వెల్లుల్లి రెబ్బలు, కరివేపాకు.

**తయారీ విధానం:**
ముందుగా ఎండు మిర్చిలో వేడి నీళ్లు వేసి నానబెట్టుకోవాలి. అలాగే చింత పండులో కూడా నీళ్లు వేసి నానబెట్టాలి. ఇప్పుడు బెల్లాన్ని కూడా తురిమి పక్కన పెట్టాలి. ఆ తర్వాత ఉల్లిపాయలు శుభ్రంగా కడిగి ముక్కలు పెద్దగా కాకుండా చిన్నగా కాకుండా కోసి తీసుకోవాలి. ఇప్పుడు మిక్సీలో ఈ ఉల్లి ముక్కలు, ఎండు మిర్చి, బెల్లం తురుము, చింత పండు వేసి మెత్తని పేస్టులా చేసుకోవాలి. ఈ పేస్టును పక్కన పెట్టుకోండి.
ఆ తర్వాత ఒక కడాయి తీసుని ఆయిల్ వేసి వేడి చేసి ఇంగువ, కరివేపాకు, వెల్లుల్లి రెబ్బలు, తాళింపు దినుసులు వేసి వేయించాలి.
ఈ తాళింపులో మిక్సీ పట్టిన ఉల్లి మిశ్రమం వేసి బాగా కలుపుకోవాలి. చిన్న మంట మీద అడుగు పట్టకుండా జాగ్రత్తగా కలుపుతూ ఉండాలి. ఇలా ఆయిల్ పైకి తేలాక స్టవ్ ఆఫ్ చేసుకోవాలి. అంతే ఎంతో రుచిగా ఉండే ఉల్లి నిల్వ పచ్చడి సిద్ధం. ఈ పచ్చడి టిఫిన్స్‌లోకి, వేడి అన్నంలోకి, చపాతీలోకి కూడా రుచిగా ఉంటుంది.

# ఘనంగా మాజీ సీఎం

# జగనన్న జన్మదిన వేడుకలు






**నరసాపురం (జయ జయహే)**


మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుక సందరేగా పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం పార్టీ కార్యాలయంలో జరిగిన లిమాజీ సీఎం జగనన్న జన్మదిన కేక్ కటింగ్ చేసి, రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు,అనంతరం యూత్ ఆధ్వర్యంలో నరసాపురం గవర్నమెంట్ హాస్పటల్లో పేషెంట్లకు బ్రెడ్ ఫ్రూట్స్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా పార్టీ అధ్యక్షులు ముదునూరి ప్రసాద్ రాజు , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ పిడి రాజు , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్, పార్టీ ఎంబీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు, ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పెండ్ర వీరన్న, నరసాపురం మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె వెంకటరమణ , నరసాపురం జడ్పిటిసి సభ్యులు బొక్క రాధాకృష్ణ , ఎంపీపీ సొని తదితర జిల్లా నాయకులు నియోజకవర్గ, మండల, వివిధ కమిటీ నాయకులు పాల్గొన్నారు

# టెన్షన్ తగ్గించుకోపోతే.. గుండెపోటు ఖాయం



ప్రస్తుత కాలంలో సాధారణంగా మారిపోయిన అనారోగ్య సమస్యల్లో గుండె జబ్బులు ఒకటి. గుండె పోటుతో ఈ మధ్య కాలంలో చాలా మంది మరణిస్తున్నారు. వయసుతో సంబంధం లేకుండా చిన్న పిల్లల దగ్గర నుంచి ముసలి వారు సైతం హార్ట్ స్ట్రోక్‌తో చనిపోతున్నారు. ఈ గుండె పోటు రావడానికి ముఖ్య కారణాల్లో ఒత్తిడి కూడా ఒకటి. ఈ మధ్య కాలంలో ఒత్తిడి, ఆందోళన అనేది బాగా ఎక్కువైపోయాయి. స్ట్రెస్‌ని ఎక్కువగా తీసుకోవడం వల్ల ఈ ఎఫెక్ట్ గుండె మీద పడుతుంది.
స్ట్రెస్‌ని తట్టుకోలేక చాలా మంది అక్కడికక్కడే మరణిస్తున్నారు. కాబట్టి మానసిక ఒత్తిడిని తగ్గించుకునేందుకు ట్రై చేయాలి. చాలా మంది ఆఫీసుల్లో, ఇంట్లో ఉండే టెన్షన్ కారణంగా మద్యం సేవించడం, ధూమపానం చేస్తూ ఉంటున్నారు.
ఇవి కాస్తా గుండెపై ప్రభావం చూపిస్తున్నాయి. దీర్ఘకాలికంగా ఒత్తాడిని తీసుకోవడం వల్ల రక్త ప్రసరణ తగ్గి.. రక్త నాళాల్లో వాపు పెరిగి.. దెబ్బతింటున్నాయి. దీంతో హార్ట్ ఎటాక్ వంటివి వస్తున్నాయి. కాబట్టి ఒత్తిడిని తగ్గించుకోవాలి. స్మోకింగ్, డ్రింకింగ్ తగ్గించాలి. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. స్ట్రెస్‌ని తగ్గించుకునే టెక్నిక్స్ తెలుసుకోవాలి. ఎక్కువగా రెస్ట్ తీసుకునేందుకు, నలుగురితో కలిసి మాట్లాడేందుకు ట్రై చేయండి.

# కీళ్ల నొప్పులా.? మీరు తినే ఈ ఫుడ్ కూడా కారణమే



ప్రస్తుతం కీళ్ల నొప్పులు సర్వసాధారణంగా మారిపోయాయి. ఒకప్పుడు వయసు మళ్లిన వారిలో మాత్రమే కనిపించిన ఈ సమస్య ఇప్పుడు యువతలో కూడా ఈ సమస్య ఎక్కువవుతోంది. చిన్న వయసులోనే కీళ్ల నొప్పులు రావడానికి ఎన్నో రకాల కారణాలు ఉన్నాయి. వీటిలో ప్రధానమైంది తీసుకునే ఆహారమే. అవును మనం తీసుకునే ఆహారం కీళ్ల నొప్పులకు కారణమవుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇంతకీ కీళ్ల నొప్పులు పెరగడానికి కారణమయ్యే ఆ ఆహారపదర్థాలు ఏంటి.? ఈ సమస్య నుంచి బయటపడాలంటే ఏం చేయాలి.? ఇప్పుడు తెలుసుకుందాం..
చక్కెర ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం వల్ల కూడా కీళ్ల నొప్పులు తీవ్రమయ్యే అవకాశాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా నిల్వ చేసిన షుగర్ ఉండే ఫుడ్‌ను తీసుకోవడం వల్ల కీళ్ల నొప్పుల సమస్య త్వరగా వచ్చే అవకాశం ఉంటుందని అంటున్నారు.
సోయా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అయితే కొందరిలో మాత్రం ఇది కీళ్ల నొప్పులు పెరగడానికి కారణమవుతుందని నిపుణులు అంటున్నారు. సోయా తిన్నవెంటనే కీళ్ల నొప్పులు వేధిస్తుంటే వెంటనే మానేయాలని చెబుతున్నారు.
సీ ఫుడ్ ఎక్కువగా తీసుకున్నా కొందరిలో కీళ్ల నొప్పులకు దారి తీస్తుంది. చేపలు, రొయ్యలో ఉండే ప్యూరిన్స్ శరీరంలో నొప్పులకు దారి తీస్తుంది. కాబట్టి కీళ్ల నొప్పులు ఉన్న వారికి ఈ ఫుడ్‌కు దూరంగా ఉండడమే మంచిది.
కీళ్లనొప్పులు పెరగడానికి రెడ్ మీట్ కూడా కారణమవుతుందని నిపుణులు అంటున్నారు. రెడ్‌మీట్‌ను అధికంగా తీసుకోవడం వల్ల కీళ్ల నొప్పులు, నడుము నొప్పి పెరుగుతుంది. శరీరంలో యూరిక్ యాసిడ్ పెరగడానికి రెడ్ మీట్ కారణమవుతుందని నిపుణులు చెబుతున్నారు.
కొన్ని రకాల పిండి పదార్థాలు కూడా కీళ్ల నొప్పులకు దారి తీస్తాయని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా బియ్యం, గోధుమల్లో ఉండే.. గ్లూటెన్‌ను కొందరిలో అలర్జీలను కలగిస్తుంది. కీళ్ల నొప్పులను పెంచుతుందని వైద్యులు చెబుతున్నారు.

**ఇవి తినండి..**
కీళ్ల నొప్పులు తగ్గాలంటే ప్రతీరోజూ తీసుకునే ఆహారంలో.. పండ్లు, కూరగాయలను భాగం చేసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఇవి శరీరంలో వాపును, నొప్పులను తగ్గిస్తుంది. అలాగే ప్రతీరోజూ పాలను తీసుకోవాలి. అయితే చక్కెర తక్కువగా వేసుకోవాలి. పాలలో పసుపు కలుపుకొని తీసుకోవడం వల్ల మరింత మేలు జరుగుతుంది. అలాగే బాదం, వాల్‌నట్స్ వంటి డ్రై ఫ్రూట్స్ తీసుకోవడం వల్ల కూడా కీళ్ల నొప్పులు దూరమవుతాయి. విటమిన్ కే అధికంగా ఉండే పాలకూర, బ్రోకలీని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల ఎముకల ఆరోగ్యం మెరుగవుతుంది.

Publisher suresh peddinti printed and published by him on behalf of SWANSIKAASRE PUBLICATIONS PUBLISHED AT 49-54-5/1, BALAYYASASTRY LAY OUT, VISAKHAPATNAM, 530013, 0891 2519333, 9603 22 3333, APTEL 2021/15454.feedback :jayajayahey@gmail.com